# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 39 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 05 - ఫిబ్రవరి- 2025

## గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి: ప్రధాని మోదీ



- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మిగతా..2లో

## బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

- రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి
- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి


వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

## తెలంగాణ ప్రభుత్వంపై వ్యంగ్యంగా కేటీఆర్ ట్వీట్

సమగ్ర కుటుంబ సర్వేను మాయం చేశారంటూ క్రిశాంక్ విమర్శ

సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు మాయం చేశారని క్రిశాంక్ ప్రశ్న

క్రిశాంక్ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ చురక



హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల క్రితం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ నుంచి తొలగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యను ఉద్దేశించి "వెల్‌డన్ తెలంగాణ సీఎంవో, వాట్ ఎ ఫెంటాస్టిక్ పెర్ఫార్మెన్స్" అంటూ ఆయన వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఈరోజు తెలంగాణ ప్రజలకు అందుబాటులో లేకుండా అధికారులు మాయం చేశారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. అధికారికంగా అందుబాటులో ఉన్న సర్వే నివేదికను ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఈ సర్వేపై చేస్తున్న అసత్యాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. మన్నె క్రిశాంక్ చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేస్తూ వ్యంగ్యంగా స్పందించారు. ఈ సందర్భంగా 'ఎంసీ ఆర్‌హెచ్ ఆర్డీఐ'లో 73 పేజీల సమగ్ర కుటుంబ సర్వే నివేదిక అందుబాటులో లేదంటూ ఒక ఇమేజ్‌ను

## ఆ ఉచ్చులో పడకండి.. సీఎం చంద్రబాబుకు కీలక సూచన

విజయవాడ, ఫిబ్రవరి 04: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ..



## కర్నూలులో బెంచ్ ఏర్పాటు.. సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్

అమరావతి, ఫిబ్రవరి 04: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అలాంటి వేళ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో మంగళవారం ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు అయింది. ఈ వ్యాజ్యాన్ని న్యాయవాదులు తాండవ యోగేష్‌తోపాటు తురగా సాయి సూర్య దాఖలు చేశారు.




## జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. ఆ జిల్లాను నాశనం చేశారంటూ ఆగ్రహం..

కడప: గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎక్కడికెళ్లినా సమస్యలు పెద్దఎత్తున కనిపిస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ తీరుతో రాష్ట్రం ఐదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మంత్రి ధ్వజమెత్తారు.



## వికసిత్ భారత్ లక్ష్యం సాధిస్తాం



- రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది.
- ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు

## చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికిన అవధాని

- ఇటీవల మాడుగుల నాగఫణిశర్మకు పద్మశ్రీ పురస్కారం
- నేడు సచివాలయంలో చంద్రబాబును కలిసిన నాగఫణిశర్మ
- 'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు...
- ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన


వివరాలు 2లో..





అమరావతి: ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ 'పద్మశ్రీ' పురస్కారం పొందిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. 'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం



- అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న
- వారిని పంపేందుకు ముహూర్తం కోసం చూస్తున్నారా? అంటూ వ్యాఖ్యలు
- అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్

ఢిల్లీ: అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది.

## వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్



- తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న భేటీ
- విజయసాయి అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం
- నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన జగన్

తాడేపల్లి : తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు.

## కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ


వివరాలు 2లో..

ఇటీవల కన్నుమూసిన కేసీఆర్ సోదరి సకలమ్మ

కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపిన మోదీ

ఆమె మరణ వార్తతో దిగ్భ్రాంతి చెందానన్న ప్రధాని

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. కేసీఆర్ కు లేఖ రాశారు. అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు.

## తెలంగాణ కుల గణనపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు... చంద్రబాబుకు కీలక సూచన

- తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం, చారిత్రాత్మకమన్న షర్మిల
- తెలంగాణ తరహాలో చంద్రబాబు కుల గణన చేయాలని డిమాండ్
- సుమారు 90 శాతం ప్రజలు బలహీన వర్గాలే ఉండటం విస్మయపరిచిందని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నామన్న షర్మిల


వివరాలు 2లో..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ చంద్రబాబు ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ కుల గణన చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆమె ఒక ట్వీట్ చేశారు. "తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ గారి దూరదృష్టికి ఇదొక నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు, అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన,

# కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ

మొదటి పేజి తరువాయి

ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తాయని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

# వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో... పలు చోట్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరుగుతున్న తీరుపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కార్యకర్తలతో జగనన్న కార్యక్రమంపై కూడా చర్చించే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అంశంపై కూడా చర్చించనున్నట్టు తెలుస్తోంది. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఇటీవలే జగన్ లండన్ పర్యటన ముగించుకుని బెంగళూరుకు చేరుకున్నారు. నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి ఏపీకి వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

# అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం

మొదటి పేజి తరువాయి

అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా రోజుల తరబడి అక్రమ వలసదారులను పోషించలేం కదా అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ వలసదారులను ఎప్పుడు పంపిస్తారు? అందుకేమైనా మంచి ముహూర్తం కోసం చూస్తున్నారా? అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఎంతమందిని స్వదేశాలకు పంపించారో నివేదిక ఇవ్వాలని కోరింది. కాగా, అక్రమ వలసదారుల చిరునామాలు తెలియవని అసోం ప్రభుత్వం అఫిడవిట్ లో పేర్కొనడంపై సుప్రీంకోర్టు స్పందించింది. వారిని వారి సొంత దేశాల రాజధాని నగరాలకు పంపించేయాలని స్పష్టం చేసింది.

# ఆ ఉచ్చులో పడకండి.. సీఎం చంద్రబాబుకు కీలక సూచన

రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్?పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్?లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్?పై నిప్పులు చెరిగారు.

# జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి..
# ఆ జిల్లాను నాశనం చేశారంటూ ఆగ్రహం..

కడప: గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎక్కడికెళ్లినా సమస్యలు పెద్దఎత్తున కనిపిస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ తీరుతో రాష్ట్రం ఐదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మంత్రి ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత జగన్ తన సొంత జిల్లాను సైతం అభివృద్ధి చేయలేదని, ఇలాంటి వ్యక్తి ఎక్కడా ఉండరని మండిపడ్డారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సవిత ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో జరగని కడప జిల్లా అభివృద్ధిని నేడు చేసి చూపిస్తున్నట్లు మంత్రి సవిత చెప్పారు. జిల్లాలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, దానిపై సమీక్ష నిర్వహించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి నీటి ప్రాజెక్టు పనులూ ఇప్పుడు చేపడుతున్నామని ఆమె చెప్పుకొచ్చారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీళ్లు లేని దుస్థితి ఉందని, ఇప్పుడు దాన్నీ పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డీఆర్సీ రివ్యూ సమావేశంలో భూసమస్యలపై ఎక్కువగా చర్చ జరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. భూకబ్జాలకు పాల్పడిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. భూకబ్జాలపై టాస్క్ ఫోర్స్ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు. పాఠశాలలను సైతం కబ్జా చేసి వాటర్ ప్లాంట్లు నిర్మించారని వాటినీ తొలగిస్తామని చెప్పారు. అన్నీ సమస్యలపైనా జిల్లా రివ్యూ మీటింగ్‌లో చర్చించామని, ఎన్నికల హామీ మేరకు చెప్పిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, దశలవారీగా వాటినీ పరిష్క రించుకుంటూ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతోందని మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో పోలవరాన్ని పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికిన అవధాని

నాగఫణి శర్మ మాట్లాడుతూ... దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత మరొకరు లేరని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని నాగఫణి శర్మ అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది... దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు... అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి... అవధాన ప్రక్రియ బతకాలి... ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారు అని నాగఫణి శర్మ వివరించారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ వెల్లడించారు.

# తెలంగాణ ప్రభుత్వంపై వ్యంగ్యంగా కేటీఆర్ ట్వీట్

**సమగ్ర కుటుంబ సర్వేను మాయం చేశారంటూ క్రిశాంక్ విమర్శ**

**సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు మాయం చేశారని క్రిశాంక్ ప్రశ్న**

**క్రిశాంక్ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ చురక**

హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల క్రితం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ నుంచి తొలగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యను ఉద్దేశించి "వెల్‌డన్ తెలంగాణ సీఎంవో, వాట్ ఎ ఫెంటాస్టిక్ పెర్ఫార్మెన్స్" అంటూ ఆయన వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఈరోజు తెలంగాణ ప్రజలకు అందుబాటులో లేకుండా అధికారులు మాయం చేశారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. అధికారికంగా అందుబాటులో ఉన్న సర్వే నివేదికను ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఈ సర్వేపై చేస్తున్న అసత్యాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. మన్నె క్రిశాంక్ చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేస్తూ వ్యంగ్యంగా స్పందించారు. ఈ సందర్భంగా 'ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీఐ'లో 73 పేజీల సమగ్ర కుటుంబ సర్వే నివేదిక అందుబాటులో లేదంటూ ఒక ఇమేజ్‌ను ఆయన జత చేశారు.

# తెలంగాణ కుల గణనపై షర్మిల
# ఆసక్తికర వ్యాఖ్యలు... చంద్రబాబుకు కీలక సూచన

బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయానికి గురిచేసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నామని, మన రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టాలని ఆమె కోరారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్యను తేల్చాల్సి ఉందన్నారు. కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు. మనం ఎంత మంది ఉన్నామో మనకంత దక్కాలి అన్నట్లుగా... రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో ఎవరి వాటా వారికి దక్కాలన్నారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా, బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కి పెట్టారని ఆమె ఆరోపించారు. సర్వే వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారని, బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారని ఆమె విమర్శించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పుదారి పట్టిస్తోందన్నారు. ఇక్కడ చంద్రబాబు బీజేపీ ఉచ్చులో పడవద్దని, వెంటనే కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.




# బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

**ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన**

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను



వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్యం సాధిస్తాం

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జె సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు.

**రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు**

'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు.

**తప్పుడు హామీలివ్వం...**



'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

**రాహుల్, కేజ్రీకి కౌంటర్**

ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

# గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ



రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులును ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

# కర్నూలులో బెంచ్ ఏర్పాటు..
# సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్

మొదటి పేజి తరువాయి

ఈ పిల్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శితోపాటు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా న్యాయవాదులు చేర్చారు. జస్వంత్ సింగ్ కమిషన్ నివేదికను పరిశీలనలోకి తీసుకోకుండా ఈ హైకోర్టు బెంచ్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందంటూ సదరు పిల్‌లో న్యాయవాదులు పేర్కొన్నారు. అదే విధంగా భావోద్వేగాలు, రాజకీయ అంశాలను పరిశీలనలోకి తీసుకుని హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం న్యాయ, రాజ్యాంగ విరుద్దమంటూ వారు ఈ పిటిషన్‌లో స్పష్టం చేశారు. అదికాక.. ఏపీ పునర్వ్యస్థీకరణ చట్టంలోని సెక్షన్ 31కు ప్రభుత్వ నిర్ణయం వ్యతిరేకమని తెలిపారు. రాజధాని అమరావతిపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు సైతం ఇది వ్యతిరేకమని ఆ పిల్‌లో న్యాయవాదులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఒకే ఒక్క సీటు ఉండాలని పునర్వ్యస్థీకరణ చట్టంలో ఉందని ఈ సందర్భంగా న్యాయవాదులు గుర్తు చేశారు. వర్చువల్ హియరింగ్స్, ఈ ఫైలింగ్స్ వచ్చిన అనంతరం ఇంకా బెంచ్‌లు ఏర్పాటు చేయడం తగదంటూ సదరు పిల్‌లో వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిల్‌లో న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ పిల్‌ను బుధవారం విచారించే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు తాము అధికారంలోకి వస్తే.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని టీడీపీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 164 అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ఎన్నికల హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నేరవేరుస్తోంది. అందులోభాగంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకే ఇటీవల చర్యలు చేపట్టింది.




**దివాన్ చెరువు ఫారెస్ట్ లో భారీ అగ్ని ప్రమాదం**

అందులోభాగంగా వెంటనే చర్యలు చేపట్టాలంటూ ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఇంకోవైపు అందుకు సంబంధించిన పురోగతిపై రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ జిల్లా ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నారు. ఇక గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ఆ క్రమంలో కర్నూలును న్యాయ రాజధానిగా ఆయన ప్రకటించారు. ఆయన ఈ ప్రకటన అయితే చేశారు. కానీ. ఆ దిశగా అడుగులు మాత్రం వేయలేదు. ఇంతలో ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.

# మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు శిక్ష

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్

## తప్పదని జిల్లా రవాణా



పులివెందుల : మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు శిక్ష తప్పదని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ హెచ్చరించారు. 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అహోబిలాపురం గవర్నమెంట్ మెయిన్ హై స్కూల్ నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపిన ఎడల తల్లిదండ్రులకు శిక్ష తప్పదు అని, అంతేకాకుండా అపరాధ రుసుము విధించడం జరుగుతుందని, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని, చదువుపై శ్రద్ధ పెట్టాలని, అతి వేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు పాటు పడాలని, వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు అందిస్తూ, స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత గురించి క్విజ్ మరియు ఎస్సేప రైటింగ్ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బి శ్రీనివాసుల రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర రావు, మరియు స్కూల్ సిబ్బంది ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ కోర్టును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

## డీఎఫ్ఓ వినీత్ కుమార్

## గదులకు అద్దె తగ్గించాలి


## వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల : పులివెందుల పట్టణంలోని రాణి తోపులో గత ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు లక్షల వ్యయంతో 15 గదులను నిర్మించారు. ఆ గదులు కు సంబంధించి అధికారులు అద్దెలు 3000 రూపాయలు పెట్టారు. వ్యాపారాలు జరగక అద్దెలు కట్టలేక గదులలో ఉన్నవారు చాలామంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ గదులకు సంబంధించి అద్దెలు వేయి రూపాయలు చేసి చేస్తే అన్ని గదులు పూర్తవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆయనను కోరారు. ఇందుకు వెంటనే ఆయన స్పందించి రూముల గదులకు సంబంధించి అద్దెలు తగ్గిస్తానని దీనికి సంబంధించిన మెయింటెనెన్స్ కూడా గదులు అద్దెకు తీసుకునే వారే చూసుకోవాలన్నారు. ఈ ఫారెస్ట్ కు సంబంధించి అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రెండు సంవత్సరాలు ఇంతవరకు ఆ పోస్టులో ఎవరు రాలేదని ఆ పోస్ట్ ఫిల్ అప్ చేయాలని ఆయనకు తెలిపారు. తొందర్లోనే అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ను వేస్తామని తెలిపారు.

## అంకాలమ్మ గూడూరు పాఠశాలలో

# ఘనంగా వసంత పంచమి వేడుకలు





సింహాద్రిపురం : సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాస్కర్ సమక్షంలో ఉపాధ్యాయులు విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యా మందిరంలో వసంత పంచమి వేడుకలు



పులివెందుల : పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల యందు శ్రీ వసంత పంచమి అయిన శ్రీ సరస్వతీ మాత జన్మదినం రోజు కావడం చేత హెూమము మరియు వేదమంత్రాల మధ్య పిల్లలకు అక్షర స్వీకారం చేయించే కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. వేద పండితులతో ఈరోజు యొక్క విశిష్టత గురించి తెలియజేసి భజన చేయించారు. ఈ కార్యక్రమానికి 80 మంది పిల్లల చేత అక్షర స్వీకార కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు మరియు పాఠశాల ప్రధానాచార్యులు మరియు ఆచార్య బృందం అందరూ కలిసి విజయవంతం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు జి.వి రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిరం అధ్యాపక సిబ్బంది చిన్నారులుపాల్గొన్నారు



## 2 వేలు అరటి కాయల డబ్బు ఇవ్వలేదని

# తోపుడు బండి వ్యాపారి పై దాడి

## అక్కడికక్కడే మృతి చెందిన వ్యాపారి



పులివెందుల : బాకీ ఉన్న రెండు వేల రూపాయలు డబ్బు ఇవ్వలేదని మోహన్ అనే వ్యాపారిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు స్థానికుల కథనం మేరకు పులివెందుల పట్టణానికి చెందిన మోహన్ అనే వ్యక్తి తోపుడు బండి మీద అరటి పండ్లు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవారు అయితే ఒక కోల్డ్ స్టోరేజ్ వ్యక్తి వద్ద అరటి పనులు కొనుగోలు చేసి రెండు వేల రూపాయలు బాకీ ఉండడంతో, బాకీ చెల్లించలేదని కోల్డ్ స్టోరేజ్ యజమాని, మరొక వ్యక్తితో కలిసి మోహన్ పై పిడుగుద్దులు గుద్ది దాడి చేశారు. దీంతో మోహన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన మోహన్ ను ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మోహన్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మోహన్ భార్య విడిపోవడంతో మతిస్థిమితం లేని కుమారునితో జీవనం సాగిస్తున్నాడు

## అబాకస్ పరీక్షలో రాష్ట్రస్థాయికి శ్రీ వివేకానంద విద్యార్థి ఎంపిక



సింహాద్రిపురం : విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో 02-02- 2025 ఆదివారం రోజున కడపలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీపరీక్షలో సింహాద్రిపురం లోని శ్రీ వివేకానంద హై స్కూల్, లో చదువుతున్న 4వ తరగతి విద్యార్థి ఏ జితేంద్ర రాయల్ లెవెల్ -3 విభాగంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె .ఖాదర్ వలి, డైరెక్టర్ కె. జాఫర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ తో రాష్ట్రానికి మరింత ఊరట లభించింది

## జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లి : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో ఏపికి మరింత ఊరట లభించిందని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు సోమవారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2025 బడ్జెట్ లో ఏపికి దక్కిన కేటాయిం పుల్లో ప్రముఖ మైనవని చెప్పా రు.పోలవరానికి రూ 5936 కోట్లు రూపాయలు గతంతో పోలిస్తే రూ 424 కోట్లు అదనంగా కేటాయింపు జరిగిందని చెప్పారు. విశాఖ ఉక్కు కు సంబంధించి 2024-25 కేటాయింపుల్ని రూ 620 కోట్ల రూపాయలు నుంచి 8,622 కోట్ల రూపాయలు పెంచడం ద్వారా హర్షం వ్యక్తంచేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు లపై 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ 3,295 కోట్ల రూపాయల కేటాయింపు అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ 4/% వడ్డీతో రూ 5 లక్షల వరకు రుణ పరిమితి ఇచ్చిందని తెలిపారు.దీంతో ఏపి లో లబ్ధి పొందుతున్న రైతన్నలు 25 లక్షల మంది, జలజీవన్ మిషన్ పెంపుతో 2028 లోపు ఏపి లో 95.53 లక్షల మందికి రక్షిత మంచినీరు సరఫరా తిరుపతి లో ఐ ఐటీ సామర్థ్యం గతంలో కంటే రెట్టింపు ఉందన్నారు.విశాఖ పోర్ట్ ట్రస్ట్ కు రూ 780 కోట్లు కేటాయిం పు ,ఏటి కొప్పాక , ప్రము ఖ బొమ్మల పరిశ్రమలకు టాప్ హబ్ గా భారత్ ఖ్యాతి వాణిజ్య పరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు .2025 బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు, ఇవి సాధించినందుకు కృషి చేసిన ఏపి సిఎం చంద్రబాబు కు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ యువ నాయకుడు నాగ మల్లికా ర్జున, సీనియర్ నాయకులు మహేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మైనింగ్ ను అరికట్టాలి

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి . :వేంపల్లి తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో జరుగుతున్న అక్రమ ముగ్గు రాయి మైనింగ్ ను అరికట్టాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా వేంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా సహజ సంపద అయినటివంటి ముగ్గురాయిని ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని వాటిని అరికట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కంటే ఎక్కువగా మైనింగ్ మాఫియా రెచ్చిపోయి తవ్వకాలు జరుగుతున్నారని అని అన్నారు కోట్ల రూపాయలు ముగ్గు రాయిని ( తెల్ల బంగారం )కొల్ల కొడుతూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రజా సమస్య లును పరిష్కరించడం కోసం కాకుండా తమ స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్యకాలంలో వేముల మండలం లో ఒకరిని హత్య చేసేందుకు మైనింగ్ తవ్వకాలకు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్ వాడారు అంటే ఎంత మేరకు మైనింగ్ జరుగుతాఉందో అర్థమవుతుంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం లోని కొంతమంది నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఉన్న అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు ప్రజా సంపదను ప్రభుత్వ అనుమతులు లేకుండా దోచుకుంటున్న మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు స్థానిక తాసిల్దార్ స్పందించి అక్రమ మైనింగ్ ను ఆపని పక్షంలో ప్రజల అందరితో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ, చరణ్, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత, మైలేజ్ తగిన గుర్తింపు పొందిన టీవీఎస్

## జిఎం కేంద్రాజ్ జోషి..



కడప : మోటారు వాహన రంగంలో విశేష గుర్తింపు కలిగి ప్రతి ఒక్కరిచేత ఆదరింపబడుతున్న టీవీఎస్ సంస్థకు చెందిన మరో నూతన షోరూంను ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని టీవీఎస్ మోటారు కంపెనీ జీఎం కేంద్రాజ్ జోషి, సీనియర్ ఆడిటర్ఖాసింఖాన్లు తెలిపారు. సోమవారం కడప నగరంలో నూతనంగా ఎంటీఆర్ టీవీఎస్ పేరుతో ఏర్పాటు చేసిన నూతన షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. ద్విచక్ర వాహన రంగంలో టీవీఎస్ సంస్థ ఇప్పటికే తన ప్రత్యేకతను నిరూపించుకుందన్నారు. నాణ్యతపరంగా, మైలేజ్ పరంగా టీవీఎస్ వాహనాలు ప్రత్యేక గుర్తింపు సాధించాయన్నారు. అటు సంస్థకు చెందిన నూతన షోరూం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇతర వాహనాలతో పోలిస్తే తక్కువ ధరతోపాటు నేటి పరిస్థితులకు అనుగుణంగా వాహనాలను రూపొందించడం జరిగిందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇతర అనేక ఫీచర్లను తయారు చేసిన టీవీఎస్ మోపెడ్, స్కూటర్లు, ఇతర వాహన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం షోరూం అధినేత తేజేశ్వర్ టీవీఎస్ వాహనాల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ సంస్థ ఏపీ ఏరియా సర్వీస్ మేనేజర్ రొనాల్డ్ రాబర్ట్, సేల్స్ మేనేజర్ వంశీకృష్ణతోపాటు నగర ప్రముఖులు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న ఆప్ కి ఆవాజ్ జిల్లా

# మహాసభను జయప్రదం చేయండి.

## ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మబ్బులు భాష..




కడప : ఈనెల 5వ తేదీన కడప నగరం లోని కృష్ణా సర్కిల్ వద్ద ఉన్న షాహి దర్బార్ మీటింగ్ హాలులో ఆప్ కి ఆవాజ్ జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ఈ సభకు ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యాయులు నబీ కరీం హాజరవుతున్నారని ఈ సభను జయప్రదం చేయాలని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ భాష సోమవారం తమ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు. నేడున్న పరిస్థితుల్లో ముస్లిం మైనార్టీలు అన్ని రంగాలలో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా ఉపాధి పరంగా ఎంతో వెనుకబడిన ఉన్నారని వీరిని చైతన్యం పరచడం కోసం భవిష్యత్తులో ముస్లిం మైనార్టీల హక్కుల కోసం మనకు రావాల్సిన వాటా కోసం పోరాటం చేయటం ఎంతో అవసరం అని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే ముస్లింల పైన మైనార్టీల పైన దళితులపైన వెనుకబడిన ప్రజల పైన జరుగుతున్నటువంటి దాడులను ఎదుర్కోవటం కోసం ఆప్ కి ఆవాజ్ ఎంతో ప్రయత్నిస్తున్నదని ఆయన తెలియజేశారు.ఈ నేపథ్యంలోనే కడప నగరంలో జిల్లా మహాసభలో నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఈ నూతన జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం భవిష్యత్తు కర్తవ్యాలతో సభ ముగుస్తుందని ఆయన అన్నారు.

# ఫీజు పోరు పోస్టర్లు విడుదల



పులివెందుల : పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఫీజు పోరు పోస్టర్లను పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిస్తూ,3 900 కోట్ల బకాయిలు చెల్లించకుండా చంద్రబాబు వేధిస్తున్నారని,2014-19 లో కూడా చంద్రబాబు ఇలాగే బకాయిలు పెడితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రిలీజ్ చేశారని, చంద్రబాబు వ్యవహార శైలి ఎప్పుడు ఇలాగే ఉంటుందని, గడిచిన ఎనిమిది నెలలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు 420 అంటూ విమర్శలు వస్తున్నాయని, వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వకపోతే పోరాటం తీవ్ర రూపం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, వేముల వైకాపా నాయకులు సాంబశివరెడ్డి, మరక శివ కృష్ణారెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వైకాపా నాయకులు ఓ రసూల్, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, అంబకవల్లి బాబు రెడ్డి, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా

# నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు




వరంగల్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రాని నిధులు - రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలు పట్టించుకోని కేంద్రం రాష్ట్రంలో 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు సున్నా. బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి వివక్ష చూపడం పట్ల నిరసనగా కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం వర్ధన్నపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబిడ్ రాజురెడ్డి, వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి పాధనలకు కేంద్ర బడ్జెట్లో నిధులు దక్కలేదు, పలు ప్రాజెక్టులు, పథకాలకు, నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపింది. కేటాయింపులపై, రాష్ట్ర ఆర్థిక శాఖ కేంద్రానికి విడిగా వివరాలను పంపింది. అయిన ప్రధాన ప్రాజెక్టులకు నిదులేవి పెద్దగా రాలేదు, గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రంట్లా పద్దు కింద పూర్తి స్థాయిలో నిధులు దక్కలేదు.దాదాపు పదేళ్లుగా విబజన హామీలు అమలు కోసం ఎదురు చూస్తున్న తెలంగాణకు ఈ సారి కూడా కేంద్ర బడ్జెట్లో నిరాశా మిగిలింది. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఉసే లేదు, అదిలాబాద్ సిమెంట్ ప్లాంటు పునరుద్ధరణ లేదు, నిజామాబాద్ పసుపు బోర్డ్ కు నిధులు ఇవ్వలేదు. ఆహార భద్రత చట్టానికి గతములో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రస్తుత్వం 2.04 కోట్లకు కుదించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను,మార్కెట్ డైరెక్టర్ లు యెద్దు శ్రీనివాస్,మల్యాల దేవేందర్,టెంపుల్ డైరెక్టర్ బండి సరిత,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుము ల్ల భాస్కర్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు తూల్ల రవి,టౌన్ కాంగ్రెస్ నాయకులు సిలి వేరు శ్రీధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపాక సమ్మయ్య,మాజీ డైరెక్టర్ మాదవి, తాటికాయల దిలీప్,బిర్రు రాజు,పోసాని దేవేందర్ రావు,మరుపట్ల ప్రశాంత్,ఎండి సోహెల్, జన్ను బిక్షపతి,అనిమి రెడ్డి రామ్ చంద్రారెడ్డి,దుప్పెల్లి రమేష్,దుబ్బ యాకయ్యలు తదితరులు పాల్గొన్నారు .

## కాకతీయ యూనివర్సిటీలో

# ఓఎస్ డి పోస్ట్ ను తక్షణమే రద్దు చేయాలి

## -స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్




హనుమకొండ : హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ సుమారు 50 సంవత్సరాల చరిత్ర గల యూనివర్సిటీలో ఎంతోమంది వీసి, రిజిస్ట్రర్లు గా పని చేసినప్పటికీ వారి యొక్క పదవీకాలం ముగియగానే వారు వారి యొక్క ప్రొఫెసర్ ఉద్యోగానికే పరిమితం కావడం జరిగిందని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ( ఎస్ఎస్ యు)హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ తెలిపారు. కానీ గత సంవత్సరం పాటు పనిచేసిన రిజిస్టర్ మల్లారెడ్డి పదవి ముగింపు కాగానే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ఓఎస్డి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) అనే పోస్టు భర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా వ్యవహరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహించొద్దని కోరుతున్నాం అదేవిధంగా గత సంవత్సరం పాటు విద్యార్థులకు తీవ్రమైన అన్యాయానికి గురిచేసిన వ్యక్తి మల్లారెడ్డి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అదేవిధంగా ఈ యొక్క కాకతీయ యూనివర్సిటీలో మధ్యతరగతి కుటుంబల విద్యార్థులు చదువుకుంటారని తెలిసినా కూడా ఫీజుల పెంచిన చరిత్ర తాజా మాజీ రిజిస్టర్ మల్లారెడ్డికి దక్కింది కాబట్టి ఇప్పుడు ఈ ఓ ఎస్ డి అనే పోస్ట్ పేరిట విద్యార్థుల పొట్టగొట్టే అవకాశం ఉంది అనేక పేపర్లో భూ కబ్జాల పేరుట లక్షల లక్షలకు దోపిడీ చేసి తాజా మాజీ రిజిస్టర్ మల్లారెడ్డి అని వార్తలు వస్తున్న సమయంలో ఓఎస్డిగా బాధ్యతలు చేపట్టబోతున్న మల్లారెడ్డి గారిని వెంటనే ఆయనకిచ్చిన ఆర్డర్ ను వెనక్కి తీసుకోవాలి లేనియెడల తీవ్రమైన ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, కృష్ణ ,మహేష్ ,సాయి, సుదర్శన్, వేణు, హర్షవర్ధన్, రాజేష్ ,హరి తదితరులు పాల్గొన్నారు

## వేంపల్లి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అక్షర అభ్యాసం



వేంపల్లి : వేంపల్లి స్థానిక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఈరోజు వసంత పంచమి సందర్భంగా సరస్వతీ మాత జయంతిని పురస్కరించుకొని కనువిందుగా, శ్రవణానందకరంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి కేశవులు మాట్లాడుతూ చక్కని చదువు అబ్బా లంటే సరస్వతీ మాత, ఈశ్వరుని అనుగ్రహం తప్పనిసరి. అని అలాగే విద్యార్థిని,విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలంటే చక్కగా విద్యాభ్యాసం చేయాలన్నారు. సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయిని శ్రీలత చక్కటి శ్లోకాలను చక్కగా వినిపించారు. విద్యార్థిని,విద్యార్థులు సరస్వతి దేవి శ్లోకాలను వినసంపుగా ఆలపించారు. పాఠశాల చైర్మన్ పి లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గిరిజ, మెహతాబ్,ప్రసన్నలక్ష్మి, భవాని, వెంకటలక్ష్మి,లక్ష్మీ రాజేశ్వరి,విజయ, జబివుల్లా, శ్రీకాంత్, బాబు,అంజి,శ్రీకాంత్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పూజ...

కనేకల్ : అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గజ్జల శ్రీనివాసులు మరియు గజ్జల భారతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆధ్యాత్మిక ఆలోచనతో పాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని కోరారు.పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులను సాధించాలని మరియు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పదవ తరగతి విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో మీరు ఏ స్థానంలో ఉన్న మీ సొంత ఊరి అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు పదవ తరగతి, తొమ్మిదో తరగతి విద్యార్థి

# నేత్రదానంతో పలువురి అందులకు చూపు



వేంపల్లె : నేత్రదానంతో పలువురి అందులకు చూపునిస్తుందని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లి మండలంలోని టి. వెలమ వారి పల్లె గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి చిన్నపురెడ్డి (80) మృతి చెందడంతో ఆయన కుమారులు చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి సంయుక్తగా టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించారు. వీటిని హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్ర నిధికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణాంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అంధత్వ రహిత సమాజం కోసం పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదన్నారు. కుటుంబంలోని వ్యక్తి లేదా స్నేహితులు ఏ వయసు వారు అయినా మరణించిన వెంటనే దగ్గరలోని నేత్ర సేకరణ కేంద్రం వారిని సంప్రదించి నేత్రదానం చేసినట్లయితే ఒక వ్యక్తి నుండి సేకరించిన నేత్రాలు ఇద్దరి అందులకు చూపు ఇచ్చే బృహత్కార్యాన్ని సాంప్రదాయంగా అలవర్చుకోవాలన్నారు.నేత్రం చేసేందుకు 9866727534 లేదా 7093204537 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులకు సేవా సమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సుధారాణి, శివరామిరెడ్డి, గంగా ప్రసాదమ్మ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



# కడప బాలోత్సవంలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె : కడప నగరంలో జరిగిన బాలోత్సవంలో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపినట్లు అ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. రెండు రోజుల పాటు జరిగిన బాలోత్సవంలో సాంస్కృతిక, ప్రతిభ పోటీల్లో అత్యధిక భాగాల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలు చేసినట్లు చెప్పారు. శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 140 మంది విద్యార్థులు 19 విభాగాల్లో పోటీ చేసి 10 విభాగాల్లో ప్రథమ స్థానం సాధించారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, చిత్రలేఖనం, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నిబంధ రచన, సైన్స్ ఎగ్జిబిషన్ వంటి వివిధ విభాగాల్లో విద్యార్థులు అద్భుతంగా ప్రతిభను ప్రదర్శించారని చెప్పారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, చిత్రలేఖనం విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించగా, సైన్స్ ఎగ్జిబిషన్ విభాగంలో 3వ స్థానం సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో రాణించడం సంతోషకరం అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణంలో వసంత పంచమీ పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి అక్షరాభ్యాసం నిర్వహించారని చెప్పారు. వసంత పంచమి పూజా విద్యా ప్రారంభం కోసం ప్రత్యేకమైన కార్యక్రమంగా నిలిచిందని అన్నారు. సాంస్కృతిక రంగాలలో మరిన్ని విజయాలను సాధించేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.



# మెసెంజర్ పోస్టు పై కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



పరకాల : ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ మెసెంజర్ పోస్ట్ కోసం పరకాల ఎంఈఓ ఓకే పత్రికల్లో వార్త వేయడం జరిగినది మరుసటి రోజు వెళ్లి అప్లికేషన్ పెట్టుకుందామని నిరుద్యోగ యువతి యువకులు వెళ్లి అప్లికేషన్ పెడదామని వెళ్తే ఆఫీసులో ఉన్న సిబ్బంది మేము ఎలాంటి అప్లికేషన్ తీసుకోవడం లేదు అన్నారు. ఎంఈఓ ని మేము అడుగగా అప్లికేషన్స్ మేము తీసుకున్నాము అని చెప్పగా మీరు తీసుకున్న అప్లికేషన్స్ చూపించండి అని అడుగుతే మీకు మేము చూపెట్టము అని పై ఆఫీసర్లకు పంపాము అని చెబుతున్నారని వాపోయారు ఇట్టి మెసెంజర్ పోస్టుపై కలెక్టర్ వెంటనే స్పందించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. తక్షణమే కలెక్టర్ విచారణ చేసి నిరుద్యోగ యువకులకు యువతకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్ పాల్గొన్నారు.

# విశేష పూజలందుకున్న కూడేరు "జోడు లింగాలు"



కూడేరు : కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివ పార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జోడులింగాలకు విశేషంగా పూజలు నిర్వహించారు. జోడు లింగాలను దర్శించుకునేందుకు జిల్లా నలమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో జోడి లింగాలను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. తర్వాత అర్చకులు శివ శంకర్ శాస్త్రి, మహేష్, శివ, ప్రవీణ్ స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేన డిమాండ్



హనుమకొండ : సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండ లంలోని రాంజీ నాయక్ తాండలోని భూక్య (రామావత్ పాడాలో) భీమానాయక్, ధర్మణి యాడి దంపతులకు ఫిబ్రవరి నెల 15వ తేదీన ఆదివారం రోజున జన్మించాడు. ఇతనికి సేవాలాల్ అని నామకరణం చేశారు. రాబోయే 286 వ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ మీడియా సమావేశము నిర్వహించారు. 2024 సం. రాష్ట్రములో ఉన్న స్థానిక ఎమ్మెల్యే లకు, ఎంపీ లకు, కార్పొరేట్లకు, 33 జిల్లాల కలెక్టర్లకు గోర్ సేనా వినతి పత్రము ఇవ్వడము జరిగినది. దానికి స్పందిస్తు గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం జి ఓ నెంబర్ 252, తేదీ 14.02.2024 ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసి సాధారణ సెలవుగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గోర్ సేనా తరుపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. ఇప్పటి వరకు రాష్ట్రములో ఉన్న స్థానిక ఎమ్మెల్యే లకు, ఎంపీ లకు, కార్పొరేట్లకు, 33 జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రము ఇవ్వడము జరిగినది. జన్మ దినాలు ఉన్నట్లు, మేము ఈ దేశ స్వపుత్రులము మా జాతికి ఉన్న అఖండ భారత దేశంలో గొప్ప సాంఘిక సంఘ సంస్కర్త, గొప్ప యోధుడు, సుమారు15 కోట్ల గోర్ బంజారాల ఆరాధ్య దైవం, భవిష్య వాణి చెప్పిన గొప్ప నాయకుడు సేవాలాల్ మహారాజ్ జయంతిని కూడా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర గోర్ సేనా విజ్ఞాప్తి చేస్తుంది. తెలంగాణా రాష్ట్రంలో మేము 45 లక్షల పైగా గోర్ బంజారా/లంబాడి జనాభా ఉన్నాము, ప్రభుత్వ ఏర్పాటులో గోర్ బంజారా ప్రజల సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాము. ఫిబ్రవరి15 తారికు సేవాలాల్ మహారాజ్ సాధారణ సెలవు దినము ప్రకటించాలి. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం మా జనాభా ప్రాతిపదికన ఒక్కొక్క నియోజక వర్గానికి 20 లక్షల రూపాయలు వెచ్చించి జిల్లా కలెక్టర్ లచే గోర్ బంజారాల/లంబాడి సాంప్రదాయాలతో ఘనంగా నిర్వహించాలని డిమాండ్ ను స్వీకరించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గోర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిలాల్ బోడా, జి బి ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు బాలాజీ నాయక్ బాదావత్ ,గోర్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తేజావత్ ఫణి కుమార్, గోర్ సేనా నాయకులు మాలోతు నాను నాయక్, శ్రీకాంత్ నాయక్, విష్ణు, శరత్ నాయక్ , సుమన్ లాకావత్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా బెల్ట్ షాపులను అరికట్టాలి



నల్లబెల్లి : అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా మరియు బెల్ట్ షాపులను నడుపుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వరంగల్ కు వినతి పత్రం ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గద్దం సుభద్ర మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈరోజు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో వినతి పత్రం ద్వారా ఇవ్వడం జరిగినది.వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్లో ఆరు మండలాల్లో నల్లబెల్లి దుగ్గొండి నర్సంపేట చెన్నారావుపేట నెక్కొండ ఖానాపూర్ మండలాలలో చాలా కాలం నుండి అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా బెల్ట్ షాప్ లో యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ షాపులను రద్దు పరచాలని ఈ మండలాల్లో రోజురోజుకు నాటు సారా గుడుంబా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు మరియు అక్రమంగా గుడుంబా నాటు సారా తయారు చేస్తూ ఏరులై పారుతుంది యువత మద్యానికి బానిసలై వారి జీవితాలు వారి నాశనం చేసుకుంటున్నారు దీంతో తల్లిదండ్రులు కూలినాలు చేసుకొని జీవించే ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఆర్థికంగా నష్టపోతున్నారు ముఖ్యంగా అంతేకాక మద్యానికి బానిసై వారు మత్తులో మహిళలపై లాంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలు కుటుంబ కలహాలు మరియు యువత మత్తులో చిత్తయి వృద్ధులైన మహిళలపై లైంగిక దాడులు వేధింపులు, మహిళలపై అత్యాచారాలు హత్యలు కుటుంబ కలహాలు మరియు యువత మత్తులో చిత్తయి మైనర్ బాలికలపై అత్యాచారాలు చైన్ స్నాకింగ్ కు పాల్పడుతున్నారు ముఖ్యంగా సమాజానికి పట్టుకొమ్మలైన యువత పూర్తిగా చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారు వీరి ఆగడాలను అరికట్టుటకు పలుమార్లు ఎక్సైజ్ శాఖ పోలీసులకు పోలీస్ అధికారులకు విజ్ఞప్తులు చెప్పినప్పటికీ బెల్ట్ షాపులు గుడం నాటు సార యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 24 గంటలు బెల్ట్ షాపులు నడుపుతున్నారు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ వరంగల్ గారికి వినతి పత్రం ద్వారా సమసభాజాన్ని దృష్టిలో ఉంచుకొని కుటుంబాలకు మహిళలపై అత్యాచారాలకు మైనర్ బాలికలపై అత్యాచారాలను మేళ వృద్ధులపై అత్యాచారాలు మహిళలపై దాడులు అత్యాచారాలు చైన్ స్నోకింగ్ కారణమైన బెల్ట్ షాపు యజమానులపై మరియు గుడుంబా నాటసార అమ్మే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రజలు యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడాలని కోరారు.

# రైతాంగాన్ని ఆదుకొనేందుకు చెరువులకు నీళ్లు నింపుతాం


## మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి





వేంపల్లె . : పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులకు నీళ్లు నింపి రైతాంగాన్ని, ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బక్కన్నగారిపల్లె చెరువుకు ఇరిగేషన్ ఈఈ రాజశేఖర్, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లతో కలిసి మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి టెంకాయ కొట్టి నీటిని విడుదల చేశారు. అలాగే అంతకు ముందు ఆలయంలో పూజలు చేసి ఆలయ అభివృద్ధికి రూ 50 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అవకాశం ఉన్న చెరువులు అన్నింటికి నీటితో నింపే ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. నీరు లేక పోవడంతో బక్కన్నగారిపల్లె చెరువు ఎండి పోయిందని కాబట్టి భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ఉండేందుకు బక్కన్నగారిపల్లె చెరువును నీటితో నింపుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న బక్కన్నగారిపల్లె చెరువు కెపాసిటీని పెంచేందుకు అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు చెప్పడం జరిగిందని కాబట్టి చెరువు కెపాసిటీని పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. వైఎస్ కుటుంబం 10 సంవత్సరాలు పాటు సిఎం హోదాలో పని చేసి కూడ పులివెందుల నియోజకవర్గంలో నీటి ఎద్దడిని తీర్చక పోవడం దారుణమని అన్నారు. వేంపల్లెలోని కొన్ని గ్రామాలతో పాటు చక్రాయపేట, పులివెందుల మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను తీర్చ లేదని అన్నారు. రూ 6 వేల కోట్ల పనులు చేసిన కూడ వేసవి కాలం ప్రారంభం కాక ముందే పులివెందుల నియోజకవర్గంలో నీటి సమస్య రావడం బాధాకరం అన్నారు. చక్రాయపేట మండలంలో చాలా దుర్భరమైన పరిస్థితి నెలకొంది అన్నారు. త్రాగునీటి సమస్య ఉందంటే వైఎస్ఆర్, జగన్ రెడ్డిల పరిపాలన ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ప్రజలు కూడ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నీటి సమస్యపై చక్రాయపేటలో అధికారులే స్వయంగా నాకు ఫోన్ చేసి త్రాగునీటి సమస్యపై పిర్యాదు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. గతంలో వైఎస్ కుటుంబం అధికారం పెట్టుకొని కూడ త్రాగునీటి సమస్య తీర్చక పోవడం భాధకరం అన్నారు. నీటి సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయన కూడ విజిట్ చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు. నీటి సమస్య రాకుండా ఉండేందుకు ప్రస్తుతానికి ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు 20 బోర్లు కూడ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వేసవిలో పులివెందుల నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో కూడ నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. నందిపల్లె చెరువుకు కూడ త్వరలో నీళ్లను వదలడం జరుగుతుంది అన్నారు. కావాల్సిన నీరు ఉండి కూడ గతంలో చెరువులకు నీళ్లు వదలక పోవడం శోచనీయమన్నారు. చెరువులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని మరమ్మతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చెరువుకు నీటిని అందిస్తామని తెలిపారు. త్రాగునీటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయక్, వేమా కుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, రామగంగిరెడ్డితో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# రథసప్తమి శ్రీస్వామి వారు సూర్య ప్రభ వాహనము పై విశేష పుష్పాలంకరణలో



కదిరి పట్టణం, : ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము - 515591, శ్రీసత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 - 221066, 221366 రథసప్తమి ఉత్సవము 04.02.2025 04.02.2025 వతేదిన మంగళవారం ఉదయము 6.00 గంటల నుండి రథసప్తమి సందర్భముగా శ్రీస్వామి వారు సూర్య ప్రభ వాహనము పై విశేష పుష్పాలంకరణతో తిరుమాడ విధులలో విహరిస్తూ భక్తుల దర్శనము ఇచ్చెదరు. మధ్వనవమి ఉత్సవము 06.02.2025 06.02.2025 వతేది గురువారం మాఘ మాసము మద్వనవమి సందర్భముగా శ్రీస్వామి వారు పుష్పాలంకరణతో హనుమంత వాహనము పై సాయంత్రం 5.30 గంటల నుండి తిరుమాడ విధులలో విహరిస్తు భక్తులకు దర్శనము ఇచ్చెదరు. శ్రీవారి బ్రహ్మోత్సవములు సరిగ్గా నెల రోజుల తరువాత ప్రారంభమగునని తెలపటం ఉత్సవము ప్రాముఖ్యత, ఉత్సవ యొక్క అనవాయితీ.. కావున యావన్మంది భక్తులు శ్రీస్వామి వారి ఉత్సవములలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి గారు తెలపడమైనది. శ్రీమత్-ఖాద్రీ-లక్ష్మీనరసింహ-స్వామి-వారి-దేవస్థానము-కదిరి-పట్టణము-1073621002837998/

# శుభాకాంక్షలతో నూతన ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కడప : వైయస్సార్ జిల్లా నూతన పోలీసు సూపరింటెండెంట్గా శ్రీ ఈ.జి. అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి నాయకత్వంలో కడప పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ కోఆర్డినేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కడప ఎస్పీ కార్యాలయంలో భేటీ సందర్భంగా శ్రీ ఈ.జి. అశోక్ కుమార్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా ప్రజలకు మరింత మంచి సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్లు మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి (పులివెందుల),బండి జకరయ్య(కడప), ఇర్ఫాన్ భాష (ప్రొద్దుటూరు), అశోక్ కుమార్ రెడ్డి (కమలాపురం) ,అబ్దుల్ సత్తార్, గౌస్ పీర్, సిరాజుద్దీన్, రఫీఖ్ ఖాన్, హరిప్రసాద్, ఇనామ్, శీలం గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# కమనీయం శ్రీవీరభద్రస్వామి కళ్యాణం

## కన్నుల పండుగగా గ్రామోత్సవం

## నేడు మహా కుంబ నివేధన



పులివెందుల :పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీవీరభద్రస్వామి ఆలయంలో సోమవారం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగలా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు బసవరాజు, రుద్రమూర్తిలు స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి మూలవిరాట్కు అభిషేకాలు నిర్వహించి భస్మాలంకరణ చేశారు. సాయంత్రం వీరభద్రస్వామి గ్రామోత్సవం బ్యాండు వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. వీరభద్రస్వామి, శివుడు, భద్రకాళి వేషదారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామోత్సవం వెంబడి మహిళలు కళశాలు పట్టుకొని ముందుకు కదిలారు. నేడు మంగళవారం స్వామివారికి ఉదయం విశేష పూజల అనంతరం మహా కుంభ నివేదన నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, వీరశైవ గురుజంగమ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి మహిళలకుతీవ్ర గాయాలు



సింహాద్రిపురం క్రైమ్ (కదిలించే వార్త) ఫిబ్రవరి 03 : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం పైడిపాలెంలో సోమవారం గ్యాస్ సిలిండర్ పేలి వెంకట లక్ష్మమ్మ అనే మహిళకు తీవ్ర గాయాల య్యాయి. స్థానికుల కథనం మేరకు వెంకటలక్ష్మమ్మ తన ఇంటిలోనే సిలిండర్ సమీపంలో ఉన్న కరెంటు స్విచ్ ఆన్ చేయడంతో సిలిండర్ పేలి మంటలు ఆమెకు వ్యాపించాయి. ఆమె భర్త, గ్రామస్థులు వెంటనే మంటలను అదుపు చేశారు. గాయపడిన వెంకటలక్ష్మమ్మను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# 56 లక్షల రూ..పెనుకొండ లో దాతల సహకారంతో,ఎంజేపీ,స్కూల్ బిల్డింగ్ రినోవేషన్.




పెనుకొండ : 56 లక్షల దాతల సహకారంతో పెనుకొండ లో పెనుకొండ ఎంఎల్ఏ, రాష్ట్ర మంత్రి సవిత మ్మ పిలుపుతో ఎంజేపీ స్కూల్ బిల్డింగ్ రినోవేషన్, రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ చేసిన ఆర్థిక, సామాజిక ఆరాచకం వల్ల,ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి వ్యవస్థ పతన స్థితికి కి చేరింది. ఎంత దారుణం అంటే కనీసం మెయింటైన్ ఖర్చులు కూడా లేకుండా బిసి సంక్షేమ, గురుకుల పాఠశాలలు దారుణ స్థితిలో వున్నాయి. కావున బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ గారు తన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎలాగైనా ఈ స్థితి నుండి బయటికి రావాలని దాతలకు పిలుపునిస్తున్నారు ప్రతిసారి. అందులో భాగంగా తన సొంత నియోజకవర్గం పెనుకొండ నుండే మొదలు పెట్టాలని సవితమ్మ తన సొంత డబ్బు 11 లక్షలు,మిగతా దాతలు అందరూ కలిసి 56 లక్షలతో ఎంజేపీ స్కూల్ బిల్డింగ్ రినోవేషన్,చేయించి స్టేట్ మొత్తానికి ఆదర్శంగా నిలిచింది. అందరూ ముందుకు రావాలని దాతలకు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్య వ్యవస్థను కాపాడుకుంటే విద్యార్థుల భావి తరాల భవిష్యత్తును కాపాడిన వారం అవుతామని సవితమ్మ గారు అందరికి పిలుపునిచ్చారు. అదీ విధంగా రాష్ట్ర లోని అన్ని బిసి సంక్షేమ హాస్టల్ లకు, గురుకుల పాఠశాల లకు రెనోవేషన్ లో కోసం డబ్బులు ఇచ్చామని, పెండింగ్ లో ఉన్న గోనే భావి, గుండు మల, గుదిబండ, రొద్దం , టేకులొడు, లేపాక్షి గురుకుల పాఠశాలల భవనాల బిల్డింగ్ లను పూర్తీ చేయడానికి నిధులు కేటాయించి పూర్తి చేస్తునట్టు మంత్రి తెలిపారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో...పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది సంయుక్తంగా

## తాడిపత్రిలో హెల్మెట్ ధారణపై ప్రజల్లో అవగాహన


## రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా తాడిపత్రిలో బైకు ర్యాలీ నిర్వహణ



అనంతపురం : హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రిలో పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది సంయుక్తంగా హెల్మెట్ ధారణపై ప్రజల్లో అవగాహన చేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా తాడిపత్రిలో ఆర్టీఏ కార్యాలయం నుండి బస్టాండు కూడలి వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఏఎస్పీ మరియు ఆర్టీఓ ఆధ్వర్యంలో పోలీసులు, ఆర్టీఏ సిబ్బంది హెల్మెట్లు ధరించి బైకులపై ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని గుర్తెరిగి కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## లోక్‌సభ ప్రశ్నోత్తర సమయ ప్రసంగం

## అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం : జాతీయ సాంస్కృతిక నిధి ద్వారా దేశవ్యాప్తంగా అనేక చారిత్రక కట్టడాలు పునరుద్ధరిం చబడు తున్నాయి. అయితే, మంత్రి దృష్టికి తీసుకురావలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, గత అయిదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ నుండి ఒక్క ప్రాజెక్టుకూడా కింద ఆమోదించబడలేదు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో కీలక చారిత్రక ప్రదేశాలు నిర్లక్ష్యంగా మారిపోయాయి. ఈ సందర్భంగా , నా అనంతపురం లోక్‌సభ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన చారిత్రక కట్టడమైన గుత్తి కోట గురించి ప్రస్తావించ దలచుకున్నాను. గుత్తి కోట ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద కోటగా గుర్తించబడింది. ఇది చాళుక్యులు, విజయనగర సామ్రాజ్యం, మొఘల్ పాలకులు, మరాఠాలు మరియు బ్రిటిష్ వారి పరిపాలనకు సాక్షిగా నిలిచింది. కోట చారిత్రక ప్రాముఖ్యత మాత్రమే కాదు, పర్యాటక దృష్ట్యా కూడా ఇది ఎంతో విలువైనది. -44, -67 రహదారులు మరియు గుత్తి రైల్వే జంక్షన్‌కు సమీపంలో ఉండటం వలన దీని పర్యాటక భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉండొచ్చు. అయితే, గుత్తి కోట పునరుద్ధరణ కోసం ?60 కోట్ల ప్రణాళికతో సమర్పించిన ప్రస్తావన ఇంకా ఆమోదించబడ లేదు స్పీకర్ ఈ కోటను పునరుద్ధరించడం ద్వారా మన వైభవమైన వారసత్వాన్ని కాపాడటమే కాకుండా, స్థానిక వారసత్వ పర్యాటకాన్ని అభివృద్ధి చేసి గుత్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. కాబట్టి, గౌరవ మంత్రి గారిని నేను విజ్ఞప్తి చేస్తున్నాను ఈ ప్రాజెక్టును అత్యవసరంగా తీసుకుని, గుత్తి కోట పునరుద్ధరణను త్వరితగతిన ఆమోదించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాను. ఈ నేపథ్యంలో, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు కేంద్ర సాంస్కృతిక శాఖను గుత్తి కోట పునరుద్ధరణను అత్యవసరంగా ఆమోదించి, పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

### అనంతపురం అర్బన్, మడకశిర ఎమ్మెల్యేలతో శాప్ ఛైర్మన్ రవినాయుడు




అనంతపురం, : ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులను నెలకోల్పేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. స్థానిక ఆదర్శనగర్‌లోని మడకశిర ఎమ్మెల్యే నివాసంలో టిటిడి బోర్డు మెంబర్ మరియు ఎమ్మెల్యే ఎమ్ఎస్.రాజుతోపాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటటేశ్వర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా శాప్ ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడావికాస కేంద్రాల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులందరికీ వారి ప్రాంతాల్లోనే అత్యుత్తమ ప్రమాణాలతో క్రీడాసౌకర్యాలను ఏర్పాటు చేయడమే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. అలాగే విద్యాశాఖమంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రోత్సాహకులతో సీఎస్ఆర్ నిధుల సమకూర్చాలని కోరుతున్నామన్నారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి వచ్చాకనే రోడ్లకు మోక్షం వచ్చింది.

-రోడ్డు పరిశీలనలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

-రుద్రంపేట పంచాయితి బ్యాంకు కాలనీలో నూతనంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం.

-పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు ఉండాలని సూచన.



అనంతపురం, : కూటమి ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రోడ్లకు మోక్షం వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పంచాయతీ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించారు. అక్కడి కాంట్రాక్టర్, స్థానిక నాయకులతో మాట్లాడారు. పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆరా తీశారు. పనుల నాణ్యతలో ఎక్కడా లోపం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా చోట్ల రోడ్ల సమస్య ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాలను పూర్తిగా విస్మరించారన్నారు. అందుకే ఎక్కడ రోడ్డు అవసరం ఉన్నా వెంటనే అంచనాలు పంపుతున్నామన్నారు. నగరంతో పాటు నాలుగు పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్య లేకుండా





చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నగరాభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, గోపాల్ గౌడ్, సింగమనేని రామాంజినేయులు, కడియాల కొండన్న, పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా ఆర్ బీ శాఖ అధికారులు.



తాడిపత్రి, బ తాడిపత్రిలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా ఆర్ బీ శాఖ అధికారులు. అనంతపురం జిల్లాలో గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా చేపట్టిన మరమ్మతు పనులు, ఇతర రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై అధికారులను ఆరా తీసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..రాష్ట్రంలో గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా రూ. 1060 కోట్లు ఖర్చుపెట్టి ఇప్పటి వరకు 88 శాతం రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దాం. గత ప్రభుత్వంలో ఆర్ బీ కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి. పీపీపీ మోడల్ లో రాష్ట్రంలో దాదాపు 3 వేల కి.మీ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.జగన్ మోహన్ రెడ్డి నిర్వాహకంతో రాష్ట్రంలో పరిశ్రమలు తరలిపోవడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడింది నేడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై భరోసాతో ఆయా పరిశ్రమలు తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయి.. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు.. 164 సీట్లతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు వైసీపీ చేసే అసత్య ప్రచారాన్ని ప్రజలే తిప్పికొడతారు.

# మాటిచ్చాను.. రోడ్డు వేసే గ్రామంలో అడుగుపెట్టాను.

-గ్రామానికి రోడ్డొచ్చింది... పల్లెకు పండగొచ్చింది.

-ఎద్దుల బండిలో, పూల వర్షం కురిపిస్తూ.. ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం.

-నాగసముద్రం గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సునీతకు అపూర్వ స్వాగతం

-వేస్తున్న రోడ్లను ఆపేసిన చరిత్ర తోపు.. ప్రకాష్ రెడ్డిది.



రాప్తాడు, : ఎన్నికల ముందు ప్రచారం సమయంలో మీ ఊరికి రోడ్డు వేసిన తర్వాతే మళ్లీ గ్రామంలో అడుగు పెడతానని మాట ఇచ్చాను.. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేసిన తర్వాతే గ్రామంలో అడుగు పెట్టానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు కనీ వినీ ఎరుగని రీతిలో స్వాగతం పలికారు. గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర నూతనంగా నిర్మించిన రోడ్లపై ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ఎడ్ల బండి పై గ్రామానికి తీసుకొచ్చారు. మొత్తం రెండు కిలోమీటర్ల మేర ఎడ్ల బండిపై రాగా.. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ.. టపాసులు పేలుస్తూ, సన్మానాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామస్తుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. వాస్తవంగా ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామానికి రోడ్డు లేదని.. ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 1998లో పరిటాల రవి హయాంలో 3లక్షల 75వేలతో రోడ్డు మంజూరు చేశారని.. అప్పట్లో కిలోమీటర్ వరకు రోడ్డు కూడా వేశారన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో... రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధికి ఎక్కడా సహకరించలేదన్నారు.



అయినప్పటికీ గ్రామస్తులు ఇబ్బంది పడకుండా రెండుసార్లు మట్టి రోడ్డు వేశామన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆర్.ఆర్ గ్రాంట్ కింద తారు రోడ్డు మంజూరు చేశామన్నారు. 2018 ఫిబ్రవరిలో పని కూడా మొదలు పెట్టి.. రెండు కిలోమీటర్లు మెటల్ వేశామని, మూడు కల్వర్టులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత ఎన్నికలు



రావడం ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడంతో రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆపించారన్నారు. అప్పట్లో రోడ్డు కోసం సేకరించిన ఇసుకను కూడా అమ్ముకున్న చరిత్ర వైసిపి వారిదన్నారు. గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా రోడ్డు వేయని అసమర్ధ నాయకుడు ప్రకాష్ రెడ్డి అని విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో వచ్చినపుడు ఇక్కడ గ్రామస్తులు రోడ్డు కావాలని అడిగారని.. మీ ఊరికి కచ్చితంగా ఈసారి రోడ్డు వేసిన తర్వాతే వస్తానని ఆరోజే చెప్పానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3నెలలకే మళ్లీ పనులు మొదలు పెట్టామన్నారు. కోటి 42లక్షల ఏపీ ఆర్.ఆర్.పీ గ్రాంటుతో 1.85కిలోమీటర్లతో రోడ్డు వేశామన్నారు. ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమని.. గ్రామంలో ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. తాను రోడ్డు మీద వచ్చేటప్పుడు ఒకవైపు అందమైన రోడ్డు... ఇంకో పక్క పచ్చటి పొలాలు కనిపిస్తున్నాయంటే.. అది తెలుగుదేశం పార్టీ ఘనతేనన్నారు. నియోజకవర్గంలో గతంలో ప్రకాష్ రెడ్డి ఆపిన రోడ్లన్నీ మళ్ళీ ప్రారంభించామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు...

# ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఏడిపించడం తగదు.

-బకాయిలు వెంటనే చెల్లించాలి.

-నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం.

-యాజమాన్యాల వేధింపులతో విద్యార్థులు తీవ్ర అవస్థలు.

-ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారు

-పేద విద్యార్థులను విద్యకు దూరం చేయాలని కుట్రలు చేస్తున్నారు

-3900 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాల.




అనంతపురం : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పడుతున్న అవస్థలు కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన తన చాంబర్లో సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేయాలనే కుట్రలో భాగంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా సొమ్ము ఇవ్వకుండా ఏడిపించడం తదన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు సంబంధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికోసం గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్షల మంది విద్యార్థులకు ఉన్నత చదువులను అందించి వారు ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు ఎంతో తోడ్పాటును అందించారని తెలిపారు. నేడు ఆయన అందించిన విద్య కుసుమాలు రాష్ట్రం నుంచి దేశ విదేశాలలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వసతి దీవెన,విద్యా దీవెన పథకాల ద్వారా విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వారిని ఉన్నత చదువులు చదివే అర్హతను కల్పించారని తెలియజేశారు. ఏ విద్యార్థి తన చదువును మధ్యలో ఆపకూడదనే ఉద్దేశంతో వారికి అన్ని విధాలుగా అండగా నిలిచారని గుర్తు చేశారు. వసతి దీవెన విద్యా దీవెన కు సంబంధించి కూటమి ప్రభుత్వ నేతలు ఎన్నికల ముందు ఎలక్షన్ కమిషన్ ఆశ్రయించి విద్యార్థులకు అందించాల్సిన బకాయిలను అందించకుండా అన్ని విధాలుగా అడ్డుపడ్డారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవంబర్లో ఎక్స్ ద్వారా తన పోస్టును పెట్టారన్నారు. దానికి స్పందించిన కూటమి ప్రభుత్వ మంత్రులు బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు వాటి ఊరిసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,తల్లికి వందనం వంటి అనేక పథకాలను ప్రజలకు చెప్పి వాటిని అమలు చేయడంలో మాత్రం ఏడు నెలలు దాటినా ఒక్క పథకాన్ని కూడా అందించలేని పరిస్థితుల్లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థులను ఆదుకున్న విషయాన్ని తెలియజేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యను దూరం చేయాలనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేకమంది విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదనను వ్యక్తం చేశారు. వారి బకాయిల ఇబ్బందులతో విద్యార్థులు మానసికంగా సతమతము అవుతున్నారని తెలిపారు. యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడి కారణంగా అనేకమంది విద్యార్థులు చదువులో వెనుకబాటుకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితికి కూటమి ప్రభుత్వమే ప్రధాన కారణమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే బకాయి పడ్డ 3900 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో అనంతపురం జిల్లా కేంద్రంలో ఫీజు పోరు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ జమ చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల పేద విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అవమానాలకు గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, మల్లె మీద నరసింహులు, శ్రీనివాసులు, అనిల్ కుమార్ రెడ్డి,కమల్ భూషణ్ పాల్గొన్నారు.

## రూ. 1060 కోట్ల వ్యయంతో గుంతల రహిత రహదారుల మరమ్మతులను చేపట్టి

## 80 శాతం మేర రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దాం : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

రాష్ట్రంలోని 23 వేల కి.మీ రోడ్లకుగానూ దాదాపు 18 వేల కి.మీ రోడ్లను కేవలం 6 నెలల్లోనే గుంతల రహిత రోడ్లు తీర్చిదిద్దిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే..

ముఖ్యమంత్రి సూచన మేరకు రాబోయే బడ్జెట్ లో రాష్ట్రంలో అన్ని రోడ్లను సింగిల్ లేయర్ లో వేయడానికి ప్రయత్నిస్తున్నాం..

నంతపురం జిల్లా గుంతల రహిత రోడ్ల మరమ్మతుల కోసం రూ. 26 కోట్లు కేటాయించగా, ఒక్క తాడిపత్రి నియోజకవర్గానికి నేడు రూ. 11 కోట్లు కేటాయించామన్నారు.

కేంద్రం సమన్వయంతో తిరిగి పోలవరం, అమరావతిలను పట్టాలెక్కించాం..

దావోస్ పర్యటన కంటే ముందే రాష్ట్రంలోని పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు..

త్వరలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం.. నెలలో తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తాం.



తాడిపత్రి :మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం త్వరలోనే నేరవేరుస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.. నేడు తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసంలో మంత్రి ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి స్థానికంగా నాపరాతి పరిశ్రమకు సంబంధించి గనుల యజమానులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జేసీ ప్రభాకర్ రెడ్డి తీసుకురావడం జరిగింది. దీంతో నాపరాతి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి ఆయా సమస్యలను తీసుకెళ్లామని.. త్వరలో నాపరాతి పరిశ్రమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్న తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ప్రజలు.. 164 సీట్లతో ఎన్డయే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. నేడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి - సంక్షేమం రెండు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నామన్నారు. గతంలో రోడ్లపై గుంతలతో కనీసం వాహనాలు ముందుకు కదలేని పరిస్థితి నెలకొందని, దీంతో మా ప్రభుత్వం వచ్చాక రూ. 1060 కోట్ల వ్యయంతో గుంతల రహిత రహదారుల మరమ్మతులను చేపట్టి, దాదాపు ఇప్పటికే 80 శాతం వరకు రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దామన్నారు.. మొత్తంగా రాష్ట్రంలోని 23 వేల కి.మీ రోడ్లకు సంబంధించి దాదాపు 18 వేల కి.మీ రోడ్లను కేవలం 6 నెలల్లోనే గుంతల రహిత రోడ్లు తీర్చిదిద్దిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతోందని మంత్రి అన్నారు. అదే సమయంలో రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆర్ బీ కాంట్రాక్టర్లు తలెత్తుకుని తిరిగే వారని, గత 5 ఏళ్లలో వారు తలదించుకునే పరిస్థితి వచ్చిందని, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడిన దుర్ఘటనలు సైతం ఉన్నాయన్నారు. అయితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆశీస్సులతో రాష్ట్రంలో వీలైనంత ఎక్కువగా రోడ్లు విస్తరణ చేపట్టామన్నారు.. అదే సమయంలో రూ. 47 వేల కోట్లతో జంగిల్ క్లియరెన్స్ పనులు సైతం చేపట్టడం జరిగిందన్నారు.. గత 5 ఏళ్లలో జగన్ మోహన్ రెడ్డి నిర్వాహకంతో రాష్ట్రంలో పరిశ్రమలు తరలిపోవడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడిందన్నారు.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై భరోసాతో ఆయా పరిశ్రమలు తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లతోపాటు అన్ని రంగాలపై దృష్టిపెట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు రాబోయే బడ్జెట్ లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లను సింగిల్ లేయర్ లో వేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. దాదాపు 3 వేల కి.మీ రోడ్లను పీపీపీ విధానంలో డబుల్ లైన్లు, 4, 6 లైన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని జిల్లా, రాష్ట్ర రహదారులను వీలైనన్ని ఎక్కువ జాతీయ రహదారులతో అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కింద నిధులు వచ్చినప్పటికీ, వాటికి వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయక పనులు నిలిచిపోయిన దుస్థితి నెలకొందన్నారు.. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్లకు భరోసా కల్పించి నేడు %చీణదీ% రోడ్లను పట్టాలెక్కించామన్నారు.. మంత్రి నారా లోకేష్ ఐటీ, విద్యా శాఖ మంత్రి ఆయా రంగాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 4 వేల ఫించన్ పెంచడంతో పాటు అన్ని విధాలుగా సంక్షేమానికి కూటమి పెద్దపీట వేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పోలవరం, అమరావతికి సంబంధించి కేంద్రానికి నచ్చజెప్పి నిధులు తెచ్చుకుంటున్నామన్నారు. గత 5 ఏళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా అమరావతిని అనాధగా జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. నేడు మా ప్రభుత్వం వచ్చాక అమరావతిని అభివృద్ధిలో పరుగులు తీయిస్తోన్నట్లు ఆయన తెలిపారు.. నేడు 7 నెలలు తిరగక ముందే ప్రజా వ్యతిరేకత పేరుతో సాక్షి, వైసీపీ అనుబంధ మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దావోస్ పర్యటన కంటే ముందే రాష్ట్రంలోని పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు.. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలపై కక్ష సాధింపులకు పాల్పడటంతో, నేడు వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడి భరోసా కల్పించారన్నారు.. నేడు పోర్టులతో పాటు, అదానీ, బీపీసీఎల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయన్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ ను తిరిగి నెంబర్ 1 రాష్ట్రంగా నిలబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రావడంతో పాటు వచ్చే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల ఉద్యోగాల కల్పన దిశలో పనిచేస్తున్నామన్నారు. ఒక్క తాడిపత్రి నియోజకవర్గానికే గుంతల రహిత రహదారుల కోసం రూ. 11 కోట్లు కేటాయించాం నేడు అనంతపురం జిల్లాలో గుంతల రహిత రోడ్ల మరమ్మతుల కోసం రూ. 26 కోట్లు కేటాయించగా, ఒక్క తాడిపత్రి నియోజకవర్గానికి నేడు రూ. 11 కోట్లు కేటాయించామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో రోడ్లు బ్రిడ్జిల నిర్మాణాలు కూడా చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఇదే తాడిపత్రిలో వైసీపీ నేతలు చేసిన అరాచకాలు ఎవ్వరూ మర్చిపోలేరన్నారు.. నాడు మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై కక్షగట్టి వ్యవహారించిన మీరు, నేడు నీతులు చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో వైసీపీ నేతలు చేసిన అరాచకాలపై సిగ్గుతో తలవంచుకోవాల్సిన మీరు.. నేడు సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.. వైసీపీ నేతలు నేడు రెచ్చగొట్టే ధోరణితో రోడ్లపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో నేడు ప్రజలు ఎంతో శాంతియుతంగా జీవిస్తున్నారని, రాష్ట్రంలో ఎవరైనా వచ్చి వ్యాపారాలు చేసుకునే స్వేచ్ఛాయుత వాతావరణం ఉందన్నారు.. గతంలో టీడీపీ తాడిపత్రి మున్సిపాలిటీని గెలిచిందంటే, ఇక్కడ జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనమన్నారు.. తాడిపత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఆదర్శంగా చేసుకుని, నేడు బనగానపల్లెలో అమలు చేస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం త్వరలోనే నేరవేరుస్తోందన్నారు.. ఇప్పటికే దీపం 2 పథకంను అమలు చేశామని.. త్వరలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తామన్నారు..

## ఎమ్మార్పీఎస్ యం ఈ యఫ్, యం స్ పి ఆధ్వర్యంలో లక్షల డప్పులు, వేలగొంతులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ...



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం లో ఎం ఈ ఎఫ్, ఎమ్మార్పీఎస్ , యం స్ పి ఆధ్వర్యంలో " లక్ష డప్పులు –వేల గొంతుకలు" కార్యక్రమంలో ద్విగ్విజయం చేయుటకు మాన్యశ్రీ గౌ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్రబాబు మాదిగ, బూదేప్ప, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉలవల నాగరాజు ఆధ్వర్యంలో లక్ష డప్పులు – వేల గొంతుల కార్యక్రమానికి ఈ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలి అని తెలియజేస్తు. ధర్మవరం లో అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి, పోస్టర్లు విడుదల చేసి, డప్పులు కొడుతూ భారీ ర్యాలీతో గాంధీ సర్కిల్ మీదుగా బాబు జగజీవన్ రామ్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించడం అనంతరం బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ , నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ లోని అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ప్రధాన ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకై అనేక ఉద్యమాలు చేపట్టి ,తద్వారా ఎస్సీ వర్గీకరణకు నోచుకున్న సందర్భంగా ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలనే ప్రధాన డిమాండ్ తో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 7 వ తేది హైదరాబాద్ నందు నిర్వహించనున్న లక్ష డప్పులు–వేల గొంతులు కార్యక్రమానికి ఈ ధర్మవరం నియోజకవర్గం నుండి వేలాది గా తరలిరావాలని, ప్రతి మాదిగ నాయుకుడి , మాదిగ ఉద్యోగులు డప్పు తీసుకొని హైదరాబాద్ కు అధిక సంఖ్యలో వచ్చి హైదరాబాద్ సిటీ మొత్తం లక్షల డప్పు లతో, వేల గొంతులతో చప్పుడుతో మారు మ్రోగాలి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధులు గా ఎమ్మార్పీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పలక రామాంజనేయులు, బిజెపి నాయకులు ఓబులేసన్న, ధర్మవరం ఎమ్మార్పీఎస్ నాయుకులు సాకే నాగరాజు, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నారాయణ స్వామి , నరసింహులు.. ఎమ్మార్పీఎస్ నాయకుడు నారాయణ, కేతిరెడ్డి కాలనీ కోదండ రాముడు, ఆదిమూర్తి ఆటో, %ణ%,సుధాకర్, పూజారి పెద్దన్న, పూజారి రామకృష్ణ వారాధప్ప, తదిదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రాజగోపాల్ చికిత్స కోసం రూ.4 లక్షలు మంజూరు చేయించిన మంత్రి సత్య కుమార్

### కొన్ని గంటల వ్యవధిలోనే ఎల్ఓసి పత్రం మంజూరు



ధర్మవరం : శ్రీ సత్య జిల్లా ధర్మవరం తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గడ్డం రాజగోపాల్ చికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 4 లక్షలు మంజూరు చేయించారు. ముదిగుబ్బ మండలానికి చెందిన బీజేపీ నాయకుడు, ప్రముఖ సామాజికవేత్త అయిన గడ్డం రాజగోపాల్ గత కొన్ని రోజులలో తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల రాజగోపాల్ పరిస్థితి చూసి మెరుగైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో హైదరాబాదులోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో దగ్గరుండి చేర్పించారు. అప్పటినుండి నిత్యం ఆసుపత్రిలోని వైద్యులతో రాజగోపాల్ ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడుతూ ఉన్నారు. తాజాగా రాజగోపాల్ చికిత్స కోసం కొన్ని గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.4 లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన లేఖను బసవతారకం ఆసుపత్రి యాజమాన్యానికి అందజేశారు.

## పేద, మధ్య తరగతి కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి.

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లో రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డిఓమహేష్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తో పాటు పలువురు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రేసిడెంట్ కాటమయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ,గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, సన్న పెద్దన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికే స్టోర్ బియ్యంతో జీవనం గడుపుతున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. గతం నుంచి ఈ సంక్షేమ పథకాల పేరుతో కొత్త రేషన్ కార్డులు ఆపడం సరైనది కాదు. అర్హత ఉన్న కూడా రేషన్ కార్డులు లేని వారు చాలా మంది వున్నారు అని గుర్తు చేశారు.అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, రేషన్ కార్డు ద్వారానే ఆదాయ,ధ్రువీకరణ,ద్వారా చదువుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తిస్తుంది అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ కార్డులకు అర్హులైన వారిని ఎంక్వయిరీ నిర్వహించి రేషన్ కార్డులను మంజూరు చేయాలని తద్వారా చదువుకున్న విద్యార్థులకు, రేషన్ బియ్యం తోనే పూట గడుపుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న కుటుంబాలకు న్యాయం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, శ్రీధర్, శ్రీనివాసులు,బాలరంగయ్య, ఆదినారాయణ, శ్రీనివాసులు, చెన్న బుజంగం,కొండ, బాబు,గంగాధర్, రవీంద్ర, మల్లికార్జున,మరియు మహిళ సమాఖ్య తరపున లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసే అన్ని మోసపూరిత హామీలు : మాజీ ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య జిల్లా రాయచోటి ) : ఎన్నికల ముందు ఎన్ డి ఏ కూటమి లో చంద్రబాబు నాయుడు ప్రజలను మోసపూరితంగా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా మాట మీద ఇవ్వలేదు అని ధ్వజమెత్తారు మహిళలకు నెలకు 1500 ఇస్తారని 50 ఏళ్లు నిండిన వాళ్లకు పింఛన్ ఇస్తారని ఇప్పటివరకు రైతులకు ఎలాంటి రైతు భరోసా కాని తల్లికి వందనం అని ఎన్నో హామీలు ఇచ్చి అవి ఏవి చేయకుండా ఆరబట్టం చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ చైర్మన్ సురేష్ బాబు పెద్ద ఎత్తులో కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల్య వివాహాలకు అడ్డు కట్టవేద్దాం

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఆడపిల్ల పుట్టినా పెంపకంలో నిర్లక్ష్యం, విద్యను అందించటంలో చిన్న చూపు, ఇంటిపనులు వస్తే చాలు అనే ధోరణి. బాలికల అభివృద్ధికి, సాంస్కృతిక, సాంఘీక, ఆర్థిక, సామాజిక వికాసానికి ఇవి గొడ్డలి పెట్టు వంటివి. వీటికి తోడు బాల్యవివాహాలు చేయడం, బాల కార్మికులుగా మార్చడం అనే అంశాలు బాలికల సర్వతోముఖాభివృద్ధికి శాపంగా మారుతున్నాయి 28వ వార్డు సచివాలయం సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలోసూపర్వైజర్ అరుణ అన్నారు ఈ సందర్భంగా సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ. తరాలు మారుతున్నా ఈ జాడ్యాలు మనిషి మస్తిష్కాన్ని వదలడం లేదున్నారు.



### బాల్యవివాహాలు - కారణాలు..

బాలికలు మూడుముళ్ల బంధంలో 18 ఏళ్లు నిండకముందే బందీలవుతున్నారు. తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులు, త్వరగా పెళ్లి చేసి బాధ్యత తీర్చుకోవాలనే ఆలోచన ధోరణి, సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలకు కలత చెందడం, వీటికి తోడు సామాజిక దురాచారం నుండి బయటపడలేక, చిన్నారులను చదువుకోవాలన్న ఆకాంక్ష నుండి దూరం చేసి బాల్య వివాహాలకు దగ్గర చేస్తున్నారు. బాల్యవివాహాలు ఎక్కువ జరుగుతున్న మన రాష్ట్రంలో రాయలసీమ జిల్లాలో అత్యధికంగా బాల్య వివాహ కేసులు నమోదవుతున్నాయన్నారు .

### బాలకార్మికులుగా మారేందుకు కారణాలు..

భారతదేశంలో బాలకార్మిక సమస్య చాలా కాలంగా నాటుకుపోయింది. కానీ, ఈ సమస్యలో బాలికల పరిస్థితి మరింత దిగజారింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇటుక బట్టీలలో, హెూటల్లో, వ్యవ సాయ కూలీగా, శ్రీమంతుల ఇళ్లలో పాచీ పని చేసే వారిగా చేరుతున్నారు. కొన్ని వర్గాల్లో యువత ఆధునిక సాంకేతికతను ఉపయోగించే తీరుతో భయభ్రాంతులకు గురై వారి సమక్షంలో పిల్లలు ఉంటే క్షేమం అని ఆలోచించి కులవృత్తులో చిన్నవయసులోనే నెట్టేస్తున్నారు. భారతదేశ జనాభాలో 14%వరకు అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 168 మిలియన్స్గా బాల కార్మికులు ఉన్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి.

### పరిష్కార మార్గాలు..

బాలికలకు ఉన్నత విద్యను పొందే హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కులపై సంపూర్ణ అవగాహన కల్పించాలి. ప్రతి వ్యక్తి బాలికల హక్కుల రక్షణలో భాగస్వాములు అవుతూ వారి ఎదుగుదలకు కృషి చేయాలి. జవహర్ లాల్ నెహ్రూ అన్నట్టుగా "బాలికలు, బాలురు దేశ నిజమైన సంపద, వారిసంరక్షణ, అభివృద్ధి మన కర్తవ్యం" అనే మాటలు గమనంలో ఉంచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మాధవి, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడి టీచర్లు సువర్ణ, భార్గవి, నాగలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి.

### మనమిత్ర ద్వారా పౌర సేవలు అందించండి

### పిజిఆర్ఎస్ కు 198 దరఖాస్తులు.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల, : ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పగడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే హౌస్ హెూల్డ్ డేటాను కూడా పక్కాగా జియో కోఆర్డినేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. మనమిత్ర వాట్సాప్ గ్రూపు ద్వారా 161 పౌర సేవలను అందించేందుకు సచివాలయం సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. ప్రతి సెక్రటేరియట్ నుండి ఒక సర్వీస్ అన్న వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మన మిత్ర వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులందరూ సమర్థవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈ – శ్రామ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ నిమిత్తం 7 లక్షల లక్ష్యాన్ని కేటాయించిందని వచ్చే సోమవారం లోగా 2 లక్షల కార్మికులను నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం 2,156 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించారని ఈమేరకు అర్హులైన వ్యక్తులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెవెన్యూ, రీసర్వే కు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.

1)నంద్యాల పట్టణ వాస్తవ్యురాలు పద్మావతమ్మ పట్టణ శివారు ప్రాంతంలోని ఉడుమాలుపురం గ్రామంలో సర్వే నంబర్ 532/3 ప్లాట్ నెం. 185 నివేశిన ఇంటి స్థల పట్టాను మేదరి సంఘం సభ్యులు బెదిరించి తీసుకెళ్లారని సంబంధిత పట్టాను తనకు ఇప్పించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2)రుద్రవరం మండలానికి చెందిన రవి కుమార్ తన తండ్రిని 2019లో బోయ రాంపుల్లయ్య అనే వ్యక్తి దాడి చేసి కులం పేరుతో అవమానించాడని అతనిపై పోలీస్ కేస్ ఫైల్ చేసామని అయినప్పటికీ 2023లో మా తండ్రి గారిని హత్య చేశారు. చట్ట ప్రకారం మాకు రావాల్సిన పరిహారం, ఉద్యోగం, పెన్షన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. 3)నంద్యాల మండలం ఎన్.కొత్తపల్లి గ్రామ వాస్తవ్యుడు శివ ప్రసాద్ రెడ్డికి సర్వే నంబర్ 1371/3 లో కొంతమేర స్థలం ఎన్ హెచ్ 167 హైవే కు వెళ్లినదని సంబంధిత స్థలం వక్ఫ్ బోర్డులో ఉన్న కారణంగా నష్టపరిహారం అందలేదని వక్ఫ్ బోర్డు నుండి తొలగిస్తే 167 హైవే వారు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 198 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు




శ్రీ సత్య సాయి జిల్లా : కొత్తచెరువు నారాయణ పాఠశాలలోని వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అక్షరానికి శ్రీ ముఖ్యమైన శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక కార్యక్రమాన్ని జరుపుకున్నారు అంతేకాకుండా కొంతమంది చిన్నారులను అక్షరాలను దిద్దించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో రమేష్ బాబు సార్ కోఆర్డినేటర్ ప్రేమ సాగర్ సార్ మరియు రెడ్డి హరిత ప్రిన్సిపల్ గురు ప్రసాద్ అకాడమిక్ డీన్ విశ్వనాథ్ సార్ ఏ వో రామ్మూర్తి వైస్ ప్రిన్సిపాల్ షబానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులకు ఆశీస్సులు తెలిపారు

## వివిధ కేసుల్లో నిలువేసిన ఆటోలు శిధిలావస్థలో వాహనాలు



కడప జిల్లా పులివెందుల : కడప జిల్లా పులివెందుల ప్రాంతంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలు తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. పులివెందుల అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలతో పాటు వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను స్థానిక ఎం.వి.ఐ కార్యాలయంలో ఉంచారు. దీంతో అవి వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఆ వాహనాలకు వేలంపాట నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## రథసప్తమి ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



శ్రీకాకుళం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవిల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు నేడు జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయం, పారిశుద్ధ్యం, భద్రత వంటి ఏర్పాట్లను కూడా పర్యవేక్షిస్తున్నారు.





అలాగే పలు సూచనలు చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ, "భక్తుల సౌకర్యానికి అన్ని ఏర్పాట్లు చేశాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా చూస్తాం" అని అన్నారు.

## కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలు లో ఏర్పాటు చేయాలి ఏవి రమణ



కడప జిల్లా మైదుకూరు : రైతు సేవా సమితి కడప జిల్లా సమితి పిలుపుమేరకు సోమవారం మైదుకూరు పట్టణ,మండల రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన తెలియజేసి అనంతరం ఎమ్మార్వో రాజ నరేంద్ర సింహ కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగిందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ సమస్యలు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూల్ లో ఏర్పాటు చేయాలి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో రైతులకు రైతు భరోసాగా ఇస్తామన్న 20 వేల రూపాయల ఎన్నికల హామీని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలి కడప జిల్లాలో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన తెలుగు గంగ రాజోలి హంద్రినీవా ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వెంటనే ప్రాజెక్టులను పూర్తి చేసిఆయకట్టు రైతులకు నీరు ఇవ్వాలి మైదుకూరు మండలంలో పెండింగ్ లో ఉన్న వివిధ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అనే సమస్యల తో కూడిన వినతి పత్రాన్నిఎమ్మార్వోగారికిఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు చొక్కంసంజీవ రాయుడు నియోజకవర్గ అధ్యక్షుడు మాడిశెట్టి సహదేవుడు పట్టణ మండల శాఖ నాయకులు కె రామ్మోహన్ పాములేటి నరసింహ కోటయ్య మురళి ఆవుల నాగేష్ పిండి మిషన్ సుబ్బరాయుడు షామీర్ భాష రామాంజనేయరెడ్డి నరసింహ కోటయ్య గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు

## శివాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి ఫరూక్, ఫిరోజ్



నంద్యాల జిల్లా : నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలోని నెహ్రు నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ఆరోహణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ హాజరై, గ్రామ ప్రజలతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఫరూక్ గ్రామ అభివృద్ధిపై మాట్లాడుతూ నెహ్రు నగర్ నందు శివాలయం నిర్మాణాన్ని గ్రామస్తులందరు కలిసి నిర్మించడం శుభపరిణామని గ్రామ ప్రజల శ్రమదానంతో ఆలయ నిర్మాణం పూర్తయినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి ఒక కేంద్రంగా మారాలి. ఫరూక్ గారు మాట్లాడుతూ నెహ్రు నగర్ గ్రామం అభివృద్ధిలో ముందుకు సాగాలని, రహదారులు, తాగునీరు, విద్య, ఆరోగ్య పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తరుపున కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ,శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణ మాత్రలను మింగించండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణీయా




నంద్యాల, : జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లందరిచేత ఆల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నులిపురుగుల నివారణ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. 1663 అంగన్వాడీ కేంద్రాలు, 1957 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ 400 గ్రాముల మాత్రలను మింగించాలని కలెక్టర్ సూచించారు. నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలలో వచ్చే రక్తహీనతకు ప్రధాన కారణం నులి పురుగులేనని వీటి నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నులిపురుగుల నివారణపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఎంహెచ్వో డా. వెంకటరమణ, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కాంతారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామాయణం పరిక్షలు అభినందన సభ....

కర్నూలు జిల్లా : విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో జరిగిన రామాయణం పరిక్షలు నిర్వహించిన పాఠశాలల యాజమాన్యం,మొదటి స్థానం పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందన సభ జరిగినది, ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి గారు మాట్లాడుతూ రామాయణం మత గ్రంథం కాదనీ, భారతజాతీయ గ్రంథమనీ, సామాజిక రామాయణంలో ఉండే పాత్రలన్న సామాజిక సమరసతను తెలియజేసే మహా గ్రంథమని, నవంబర్ నెల మొదటివారంలో రాష్ట్రంలో 108 ప్రయివేటు పాఠశాలలో సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొని రామాయణం పరిక్షలు రాసిన అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ తక్కువ సమయంలోనే కర్నూలు నగరంలో 15 పాఠశాలలు ఈ రామాయణం పరిక్షలలో పాల్గొన్నారని రాష్ట్రంలోనే 800 మంది విద్యార్థిని విద్యార్థులతో " 2 " వస్థానంలో కర్నూలు జిల్లా ఉండటం తమకెంతో గర్వకారణమని అన్నారు. అనంతరం పాఠశాలలో యాజమాన్యాలకు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు "జ్ఞాపికలు" అందజేశారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ రామాయణం పరిక్షల కన్వీనర్ శ్రీమతి జంపాల రాధిక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామారణం పరిక్షల రాష్ట్ర కన్వీనర్ గూడా సుబ్రహ్మణ్యం, ఆదిత్య విద్యాలయం అధినేత, విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవయ్య, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, సహకార్యదర్శి ఈపూరి నాగరాజు,జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాస రెడ్డి, సహమాతృశక్తి కన్వీనర్ శ్రీమతి పావని, జిల్లా దుర్గా వాహిని కన్వీనర్ శ్రీమతి ఈపూరిలక్ష్మి, భరతమాత ప్రఖంఢ కార్యదర్శి ఉపేంద్రనాయక్,వరసిద్ధి వినాయక ప్రఖంఢ బజరంగ్ దళ్ కన్వీనర్ జే.పీ.సింగ్, పాల్గొన్నారు...







# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




నంద్యాల, : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిఐఈఓ సునీత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ లకు డిప్యూటీ తాసిల్దారులను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న 64 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్హెచ్ఓ ను ఆదేశించారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 14,274 మంది జనరల్ విద్యార్థులు, 1418 ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 15,692 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ కు సంబంధించి 12,271 మంది జనరల్ విద్యార్థులు, 1129 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 13,400 విద్యార్థులు హాజరవుతున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించడంతోపాటు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు నిర్ణీత వ్యవధిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపాలలో జిరాక్స్ మిషన్లను మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# అవినీతి అక్రమాలకు వత్తాసు పలుకుతున్న. డోన్ సివిల్ సప్లై రైస్ గో డౌన్ ఇన్చార్జి. చంద్రశేఖర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి. డిమాండ్

నంద్యాల జిల్లా డోన్ : సర్వజన విద్యార్థి యువజన సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాసి పోగుల శివశంకర్ ఆధ్వర్యంలో డోన్ డివిజన్ నరసింహులు సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ డోన్ పట్టణ ప్రాంతం సమీపంలో ఉన్న సివిల్ సప్లై రైస్ గోడౌన్ నుండి వివిధ పట్టణ గ్రామీణ ప్రాంతాల. రేషన్ డీలర్లు. అంగన్వాడి. హాస్టల్ కు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు. ప్రభుత్వం బియ్యం సరఫరా చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంచికి 50 కేజీలు నియమించింది. అయితే ఒక్క సంచికి మూడు నుంచి ఐదు కేజీలు తక్కువ వస్తున్నాయి. మరియు ప్రతి నెల ప్రతి గ్రామంలో ఉన్న డీలర్ ప్రతి పట్టణంలో ఉన్న డీలర్. ప్రతి హాస్టల్ వార్డెన్.ప్రతి నెల మామూలు బియ్యం ఒకటి రెండు బియ్యం సంచులు ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే అధికారులను పంపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి చంచికి మూడు మంచి ఐదు కేజీలు తీసి అధికారులను వారికి వినని వ్యక్తుల దగ్గర పంపించి ఇబ్బందులకు గురి చేయడం. ఇవన్నీ సివిల్ సప్లై బియ్యం గోడెన్ ఇన్చార్జి చంద్రశేఖర్ సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో అక్కడ పని చేసే వారిదే పెత్తనం చెలాయిస్తున్నారు. ఇవన్నీ ఇన్చార్జి చంద్రశేఖర్ గారు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. డోన్ డివిజన్ డోన్ మండల తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతాం. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. బాబు కుమార్. శివపాల్గొన్నారు.




# పిఈటీ టీచర్ మద్దిలేటి నీ సస్పెండ్ చేయాలి

# బిఎస్ఎఫ్ ఎం ఎస్ ఎఫ్ డిమాండ్

నంద్యాల జిల్లా డోన్ : డోన్ మండలం కొచెర్వు గ్రామ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పి ఈ టి టీచర్ ని విదుల నుండి తొలగించాలి సోమవారం డోన్ మండల విద్యాధి కారిగారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ ఆవులదొడ్డి శివన్న మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ కొచ్చేరువు వ్యాయామ ఉపాధ్యాయుడు ఇతను విద్యార్థులకు ఏమాత్రం ఆటలు ఆడించకుండా పాఠశాలకు ప్రతిరోజు రాకుండా వచ్చిన రోజు ఫుల్లుగా మద్యం తాగి వస్తున్నాడు వీరిపైన గతంలో తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదు అతను అదే విధంగా విద్యార్థినీ విద్యార్థుల నుండి మద్యం త్రాగడం కోసం విద్యార్థులతో 5రూ"-10 రూ పాయల ఇష్టం వచ్చినట్టు ఇలా ఎంత పడితే అంత చిల్లర విద్యార్థుల నుండి డబ్బులను వసూలు చేసుకుని మద్యం తాగి రావడం వలన విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయులు కానీ మిగతా ఉపాధ్యాయులను గాని ఏమాత్రం లెక్కచేయకుండా అతని తీరు మార్చుకోకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తూ వస్తున్నారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు వారి చదువుతోపాటు వారిమానసిక ఆరోగ్యానికి విద్యార్థుల భవిష్యత్తు కొరకు వివిధ ఉద్యోగాల పోటీపడే విధంగా దేహదారుద్యం ఆటల పోటీలు ప్రతి విద్యార్థికి చాలా అవసరం అయితే ఈ పాఠశాల యందు వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లలకు ఆటలాడించే శక్తి సామర్థ్యం లేదు తాగుడుకే ప్రధాన్యత ఇస్తున్న ఈ వ్యాయామ ఉపాధ్యాయుని పై తక్షణమే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వ్యాయామ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో జిల్లా సర్వోన్నత అధికారి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమాం లో విద్యార్థి సంఘాల నాయకులు రాశిఫలం సుదర్శన్ బాలముని గుడ్ల సురేష్ రాజు పాల్గొన్నారు




# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## రూ. 30వేల అందజేసిన మిత్రలు

బనగాన పల్లె : బనగానపల్లె నియోజకవర్గం అవుకు (రామాపురం ): పదోవ తరగతి వరకు తమతో కలసి చదువుకుని కొన్ని అనివార్య కరణమూల చేత చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న 2004-05 జిల్లా పరిషత్ హైస్కూల్ అవుకు లో పదోవ తరగతి వరకు చదివారు.కావాలి లక్ష్మన్న మృతి చెందడన్న విషయం తెలుసుకుని అతని కుటుంబానికి 2004-2005 సేవా సంస్థ 30,000 అందజేశారు. మిత్రులు రాజేష్,రామాంజనేయులు వరప్రసాద్, చంద్, మహేష్,పాంషావల్లి, వెంకటేష్,భాస్కర్, వల్లి, మల్లికార్జున, గిరిధర్, పాల్గొనడం జరిగింది



# పేద, మధ్య తరగతి కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లో రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డిఓమహేష్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తో పాటు పలువురు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రేసిడెంట్ కాటమయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ,గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, సన్న పెద్దన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికే స్టోర్ బియ్యంతో జీవనం గడుపుతున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. గతం నుంచి ఈ సంక్షేమ పథకాల పేరుతో కొత్త రేషన్ కార్డులు ఆపడం సరైనది కాదు. అర్హత ఉన్న కూడా రేషన్ కార్డులు లేని వారు చాలా మంది వున్నారు అని గుర్తు చేశారు.అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, రేషన్ కార్డు ద్వారానే ఆదాయ,ధ్రువీకరణ,ద్వారా చదువుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తిస్తుంది అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ కార్డులకు అర్హులైన వారిని ఎంక్వయిరీ నిర్వహించి రేషన్ కార్డులను మంజూరు చేయాలని తద్వారా చదువుకున్న విద్యార్థులకు, రేషన్ బియ్యం తోనే పూట గడుపుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న కుటుంబాలకు న్యాయం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, శ్రీధర్, శ్రీనివాసులు,బాలరంగయ్య, ఆదినారాయణ,శ్రీనివాసులు, చెన్న బుజంగం,కొండ, బాబు,గంగాధర్, రవీంద్ర, మల్లికార్జున,మరియు మహిళ సమాఖ్య తరపున లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ఆశా తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ హైదరాబాదులో నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి తరలిరండి. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల ఏడో తారీఖు చేపట్టనున్న లక్ష డప్పులు వేలగొంతులు కార్యక్రమానికి తరలిరావాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ లోని అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ప్రధాన ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకై అనేక ఉద్యమాలు చేపట్టి ,తద్వారా ఎస్సీ వర్గీకరణకు నోచుకున్న సందర్భంగా ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ వర్గీకరణ కార్యక్రమాన్ని చేపట్టాలనే ప్రధాన డిమాండ్ తో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 7 వ తేది హైదరాబాద్ నందు నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి వేలాది గా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సామ్రాట్ మధు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాళ్ల శ్రీనివాసులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశగాళ్ళ వెంకటేశు , గజ్జల రామాంజనేయులు, బాలకృష్ణ , వీరయ్య నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు



# మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శిగా శ్రీమతి మాధవి లత ను మర్యాదపూర్వకంగా కలిసిన: అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షుడు రవిచంద్ర యాదవ్

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల రాష్ట్ర కార్యదర్శిగా గౌరవ శ్రీయుత శ్రీమతి మాధవి లత కొత్తగా విధులలోకి హాజరవుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర అతిథి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తెనాలి బాబురావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రవిచంద్ర యాదవ్ , సంఘ నాయకులు వివిధ జిల్లాల వచ్చిన ఉపాధ్యాయులు అందరూ కలిసి మర్యాదపూర్వకంగా బీసీ నూతన కార్యదర్శి శ్రీమతి మాధవి లత కి పుష్పగుచ్చం మరియు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిచంద్ర యాదవ్ ,దాస్,మురళి మోహన్ రెడ్డి, తోటకూరి ప్రసాద్, శ్యామ్,సహదేవ్,నాగరాజు నాయక్,రవికుమార్,రామారావు, దేవదాసు,శాంతిరాణి,విజయ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# బీసీ గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి ఆకిపాటి కృష్ణమోహన్ బదిలీ పై వెళుతున్న సందర్భంగా వారిని కలిసిన: అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిచంద్ర యాదవ్



ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయ సంగం ఆధ్వర్యంలో విజయవాడలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి శ్రీయుత శ్రీ ఆకేపాటి.కృష్ణమోహన్ బదిలీపై స్కూల్ ఎడ్యుకేషన్ కు వెళ్తున్న సందర్భంగా కార్యదర్శి ని రాష్ట్ర అతిథి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తెనాలి బాబురావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రవిచంద్ర యాదవ్ , సంఘ నాయకులు వివిధ జిల్లాల వచ్చిన ఉపాధ్యాయులు అందరూ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర అతిథి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తెనాలి బాబురావు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రవిచంద్ర యాదవ్ , అతిథి ఉపాధ్యాయ సంఘ నాయకులు వివిధ జిల్లాల నుండి దాస్,మురళి మోహన్ రెడ్డి, తోటకూరి ప్రసాద్, శ్యామ్,సహదేవ్,నాగరాజు నాయక్, రవికుమార్, రామారావు, దేవదాసు,శాంతిరాణి,విజయ,లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో మెలగాలి


## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వైజర్ (లాయర్)జూకురు సుమలత




ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం హ్యూమన్ రైట్స్ ఆఫీస్ నందు స్వతంత్ర టీవీ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వైజర్ (లాయర్)డాక్టర్ జూకురు సుమలత అనంతరం స్వతంత్ర ఛానల్ తో మాట్లాడుతూ సమాజంలో యువత వ్యసనాలకి లోనవుతూ చెడిపోతున్నారు విద్యార్థులంతా బాగుండాలని ఒక ఉద్దేశం మా ఆర్గనైజేషన్ సభ్యులు స్వతంత్ర ఛానల్ వారి సపోర్టు విద్యార్థుల్లో అవగాహన తీసుకురావడానికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా వారిని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అందుకు స్వతంత్ర ఛానల్ వారు కూడా చాలా సపోర్ట్ గా నిలుస్తున్నందుకు స్వతంత్ర ఛానల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వైజర్ (లాయర్)డాక్టర్ జూకురు సుమలత, బొగ్గరపు రమణ, ప్రజా సమాచార్ పత్రిక శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ .దొడ్డప్ప,స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ గోవర్ధన్ రెడ్డి, బిగ్ టీవీ రిపోర్ట్ నరసింహులు, రవి వర్ధన్, హ్యూమన్ రైట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి 'ఫీజు పోరు' మార్చి 12కు వాయిదా

పామిడి :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరు మార్చి 12కు వాయిదా పడినట్టు జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి తెలియపరుస్తూ. విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని కోరుతూ, ఈనెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని మార్చి 12వ తేదీకి వాయిదా వేస్తు రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, 'ఫీజు పోరు' కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరినా, ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత, మార్చి 12వ తేదీన 'ఫీజు పోరు' కార్యక్రమం ఉంటుందని మా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వెల్లడించారు.



# ఇంకా శ్రమించాలి!

న్యూఢిల్లీ, : గత వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ 20-30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని, కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థతో వెంటిలేటర్పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆక్సిజన్ అందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జరిగిన నష్టం పూరించడానికి ఇంకా శ్రమించాల్సి ఉందని... ఏపీ విషయంలో నిత్యం కేంద్రంతో టచ్లోనే ఉన్నామని చెప్పారు. ఏడు నెలల నుంచి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతున్నాయని, నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, రైల్వేజోన్, పారిశ్రామిక పార్కులకు నిధులు లభిస్తున్నాయన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఏపీ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ... కేటాయింపులపరంగా రాష్ట్రానికి మేలు జరిగిందని ఆయన చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తరపున ప్రచారం చేసేందుకు ఆదివారం రాజధానికి చేరుకున్న చంద్రబాబు సోమవారం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "బడ్జెట్ గురించి కొందరు సంకుచితంగా మాట్లాడుతున్నారు. ఏపీకి (కేంద్ర బడ్జెట్లో) ఏమేమొచ్చాయని అడుగుతున్నారు. మాకు అన్నీ లభించాయని అని వారికి చెప్పాను. మనకు శక్తి ఉండి, మన పరిపాలన బాగుంటే నంబర్ వన్గా మనం నిలిచేలా కేంద్రం చేయూత ఉంది" అని వివరించారు. ఇండియా కూటమి- ఎన్డీఏ రాజకీయాల గురించి నేను మాట్లాడదలుచుకోలేదన్నారు. "నాకు అభివృద్ధి, దేశ భవిష్యత్ ముఖ్యం. సరైన అభివృద్ధే సరైన రాజకీయం" అని ఆయన వ్యాఖ్యానించారు.ఢిల్లీలో ఆప్ తాయిలాల గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ....దేశంలో సంపద పెంచకుండా పంచడం సరైంది కాదని, దీనిపై చర్చ జరగాలన్నారు. సంపద సృష్టించకుండా దానిని పంచే హక్కు రాజకీయ నేతలకు ఎక్కడిది అని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీది వైఫల్య నమూనా అని ఆయన వ్యాఖ్యానించారు. జీఎస్టీని సరళతరం చేయాలని, అందరూ సులభంగా చెల్లించేలా ఉండాలని ఆయన సూచించారు. సంపదను కొందరు సృష్టిస్తే కొందరు వచ్చి నాశనం చేస్తార ంటూ... వైసీపీ గురించి పరోక్షంగా విమర్శించారు. అభివృద్ధిని చౌకబారు అవసరాల కోసం పట్టాలు తప్పించడం సరికాదనీ, ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధిని కొనసాగాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..

15 శాతం వృద్ధే లక్ష్యం..

"కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్తో నాకు పూర్తి ఏకీభావముంది. స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటుకు తాను సూచించిన పదిసూత్రాలు బడ్జెట్లో ఉన్నాయి. స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి వికసిత్ భారత్తో ముడిపడి ఉంది. ఇందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఈ ఏడాది 12.94 శాతం అభివృద్ధిని చూపించాం. వచ్చే ఏడాది 15 శాతం సాధించే దిశగా కృషి చేస్తాం."

ఏఐ.. గ్రీన్ ఎనర్జీలో భారత్ భేష్

"గత11 సంవత్సరాల తన పాలనలోభారతీయులు గర్వపడేలా నరేంద్రమోదీ పని చేశారు. మోదీ నాయకత్వంలో బ్రాండ్ ఇండియా బలంగా ఉంది. భారతీయులందరికీ ఇది అత్యంత స్ఫూర్తిదాయకమైన సమయం. ప్రపంచమంతా భారత దేశంవైపే చూస్తోంది. ఇటీవల దావోస్ లో పర్యటించినప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారతదేశం పట్ల ఆసక్తి ప్రదర్శించడాన్ని గమనించాను. 1995లో నేను ప్రారంభించినఐటీ విప్లవం ఇప్పుడు ఏఐ విప్లవం దాకా పయనించింది. భారత దేశం రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఇది ప్రపంచమంతటికీ తెలుసు. ఆరోజు నేను ఐటీ విప్ల వంలో పాత్ర పోషించాను. దాని శక్తి ఇప్పుడు అంతటా కనపడుతోంది. ఇప్పుడు ఏఐ కోసం పని చేస్తున్నాను. ప్రపంచంలో భారతీయులను ఇతర దేశస్థుల కంటే ఎక్కువగా ఆమోదిస్తున్నారు. ఏఐ తర్వాత హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) పై ప్రపంచం దృష్టి కేంద్రీకృతమైంది. వీటిలో భారత్ బలంగా ఉంది."

సామాజిక సేవకు పౌర పురస్కారాలు

"విద్యుత్ రంగంలో తొలుత రెగ్యులేటరీ కమిషన్ స్థాపించి సంస్కరణలు ప్రవేశపెట్టింది నేనే. ఇప్పుడు అన్ని విభాగాల్లో రెగ్యులేటరీ కమిషన్లు వచ్చాయి. ఆర్థిక సంస్కరణల వల్ల ప్రజల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వచ్చింది. సంక్షేమం వాస్తవం. దాన్ని కాదనలేం. అయితే సంపద చివరి వరకు ఎలా పంచాలన్నదే నా ధ్యేయం. అత్యంత సంపన్నులైనవారు పేదల్లో పదిశాతాన్ని దత్తత తీసుకుని చేయూతనివ్వాలి.

# కన్నుల పండుగగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి హెూమం, కళ్యాణ మహెూత్సవం

స్వామి వారి ప్రత్యేక పూజ, హెూమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి దంపతులు



తెలంగాణ బ్యూరో : మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్షిప్ లో కొలువై ఉన్న శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఎనిమిదవ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో భాగంగా తేదీ రెండు ఫిబ్రవరి ఆదివారం రోజున గరుడ పూజ సుదర్శన హెూమం స్వామి వారి తిరు కళ్యాణ మహెూత్సవం గరుడ ప్రసాద వితరణ సుదర్శన చక్ర స్నానం పలు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా పురోహితులు శాస్త్రోక్తముగా నిర్వహించారు ఈ పూజ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, లీలా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి ప్రత్యేక పూజలు హెూమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆ భగవంతుని దయా కృప మా కుటుంబంతో పాటు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ సత్యనారాయణ గుప్త,వైస్ ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్, సెక్రెటరీ నవీన్ కొక్కిరాల, కోశాధికారి సాయికుమార్,జెయింట్ సెక్రెటరీ కె వి ఎల్ నరసింహారావు, మెంబర్స్ రామకృష్ణ, అభిలాష్, రాజేశ్వరి, భవాని, సుజాత, వైదేహి లతో పాటు, సంస్కృతి టౌన్షిప్ వాసులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సత్య డిగ్రీ కళాశాలలో ఆర్థమెటిక్ రీజనింగ్ పై ప్రత్యేక సెమినార్



: విజయనగరం:సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తేది 3-2-2025 న డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు హైదరాబాద్‌లోని డైనమిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సి ఇ ఓ మరియు క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ రీజనింగ్ ఎక్స్పెర్ట్ అయిన శ్రీ. కే. జనార్ధన్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్ నిర్వహించబడింది. ఈ సెమినార్‌లో ఆర్థమెటిక్ మరియు రీజనింగ్ విషయాలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ, వివిధ పోటీ పరీక్షలకు ఎలా సిద్ధమవ్వాలి అనే అంశాలపై శ్రీ కే. జనార్ధన్ గారు విలువైన సూచనలు అందించారు. విద్యార్థులకు లాజికల్ థింకింగ్ పెంపొందించేందుకు ప్రాక్టికల్ స్ట్రాటజీస్, టిప్స్, ట్రిక్స్ వివరించడంతో పాటు, తక్కువ సమయంలో సమస్యలను సమర్థవంతంగా ఎలా పరిష్కరించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సెమినార్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను క్లియర్ చేసుకున్నారు. ఈ కార్యమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి విద్యార్థులు మరియు ట్రైనింగ్ మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

# శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగ తేదీలు ఖరారు






: సాలూరు మన్యం జిల్లా.. సాలూరు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడు శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగ ఈ సంవత్సరం మే 18, 19, 20 తేదీల్లో జరపాలని పెద్దలు నిర్ణయించారు. దాదాపు 14 సంవత్సరాల విరామం అనంతరం ఈ ఉత్సవం జరుగు తున్నందువల్ల పట్టణ ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ వేడుకను సజావుగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు శ్యామలాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాలూరు యువరాజు అనువంశిక ధర్మకర్త సన్యాసిరాజు,ఆర్. పి. భంజ్ దేవ్ పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు, కమిటీ సభ్యులు హాజరై పండుగ ఏర్పాట్లపై చర్చించారు. శ్యామలాంబ తల్లి ఉత్సవం సాలూరు ప్రజలకు అత్యంత పవిత్రమైనది. పెద్దలు మాట్లాడుతూ శ్యామలాంబ ఉత్సవం ఏ విధంగా అయినా ఆటంకాలు లేకుండా జరగాలని అమ్మని కోరుకుంటున్నామని పెద్దలు తెలియజేశారు.

# సీతం కళాసాల లో "మేజిక్ బస్ ఫౌండేషన్ వారి జీవిత నైపుణ్య కార్యక్రమం" ప్రారంభించడం జరిగింది .



: విజయనగరం పట్టణం , గాజులరేగ , సీతం కళాసాల లో "మేజిక్ బస్ ఫౌండేషన్ వారి జీవిత నైపుణ్య కార్యక్రమం" అనే కార్యక్రమం ఏడు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా డిగ్రీ ( బీ.బీ.ఏ ) మరియు పిజి ( ఎమ్.బీ.ఏ ) విద్యార్థులను వ్యక్తిగత, విద్యా సంబంధమైన మరియు వృత్తిపరమైన సవాళ్లను సమర్థ వంతంగా నావిగేట్ చేయడంలో సహాయపడే అవసరమైన జీవిత నైపుణ్యాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్, డెసిషన్ మేకింగ్, క్రిటికల్ థింకింగ్, సమస్య-పరిష్కారం, భావోద్వేగ మేధస్సు, నాయకత్వం మరియు ఆర్థిక అక్షరాస్యత వంటి సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ ఎం శశిభూషణ్ రావు గారు మాట్లాడుతూ జీవిత నైపుణ్యాల శిక్షణ , విద్యార్థులలో అవసరమైన సాఫ్ట్ స్కిల్స్ మరియు వ్యక్తిగత అభివృద్ధిని పెంపొందించడం ద్వారా సమతుల్య మరియు విజయవంతమైన జీవితాన్ని గడపడానికి వీలు కల్పిస్తుందన్నారు. సీతాం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి గారు మాట్లాడుతూ ఇలాంటి



కార్యక్రమాలు విద్యార్థులకు మల్టీ టాస్కింగ్ నైపుణ్యం మరియు పోటీ పరీక్షలకు సంబంధించిన పరిజ్ఞానం అందిస్తాయన్నారు. కళాశాల అందిస్తున్న సేవలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ యస్ వరూధిని గారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ద్వారా విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు పై , కార్యాలయ మర్యాదలు మరియు వృత్తిపరమైన వృద్ధి కోసం వారిని సిద్ధం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అద్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన తో ఈ రోజు కార్యక్రమాన్ని ముగించారు

# కరాసవలస దళితులపై దాడి చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలి




:సాలూరు మన్యం జిల్లా..కరాసవలస దళితులపై దాడి చేయించి కొట్టించిన సుతాపల్లి రాము పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి .సాగు చేస్తున్న దళితులకు పట్టాలు ఇవ్వాలి. సుతాపల్లి రాము భూ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పారావు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ కరాసవలస దళితులు సాగు చేస్తున్న భూములను కాజేయాలని దురుద్దేశంతో సాలూరు పట్టణానికి చెందిన వ్యాపారి సుతపల్లి రాము గ్రామమైన గుర్రపువలస గ్రామ గిరిజనులను దళితులపై ఎగదోసి దాడి చేయించి కొట్టించారు. దాడి చేయించిన సుతాపల్లి రాముపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు అలాగే దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కోరారు. దళితులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు దళితులకు గిరిజనులకు మధ్య తగాదాలు సృష్టించి భూములను కాజేయాలని కుట్రపన్నారని తెలిపారు. పెత్తందారైనా సుతాపల్లి రాముకు రాజకీయ అధికార అండదండలు ఉండడం వలన ఈ విధంగా దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. పట్నానికి చెందిన వ్యాపారి నాగుల సన్యాసి రాజు కి గుర్రపువలస రెవెన్యూ పరిధిలో పట్టా నెంబర్ 123 సర్వేనెంబర్ 77/2అక్రమంగా ప్రభుత్వ భూమి కి పట్టాలిచ్చారని ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని సాగులో ఉన్న దళితులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ క్రమంలో గడి వలస గ్రామానికి చెందిన చోడిపల్లి బాబయ్య తండ్రి నూకయ్య లేటు చెందిన భూమి సర్వే నెంబర్ 68/1 సుమారు 4 ఎకరాల 13 సెంట్లు భూమిని ఆక్రమించేసి సంబంధించిన రోడ్డు వంట షెడ్లు లారీ షెడ్లు వేసుకుని అక్రమంగా అనుభవిస్తున్నాడు. ఇదేమని అడిగితే గిరిజనుల పైన దౌర్జన్యం చేయిస్తూ బెదిరిస్తున్నాడు. కావున సత్తుపల్లి రాము భూ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి అక్రమంగా ఉన్న భూమిని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వంతల సుందర్ రావు, గెమ్మెల జానకిరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడంగి గాసి, చలంబార్కి సింహాచలం , తులసమ్మ ,నవీను, రాము, బోడయ్య పాల్గొన్నారు

# పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి "కొండపల్లి శ్రీనివాస్



: గజపతినగరం: గజపతినగరం దిగువ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో రాష్ట్ర సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ శనివారం సాయంత్రం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి హారతి, తీర్థప్రసాదాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్వీకరించారు. అంతకుముందు ఆలయ ధర్మకర్త కందుల వెంకట చిన్నయ్య స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంత్రి కొండపల్లి శ్రీనివాసు కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీలు



మక్కువ శ్రీధర్ ,గంట్యాడ శ్రీదేవి, వైకుంఠం ప్రదీప్ కుమార్ ,సర్పంచ్ నరవ కొండమ్మ ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలి

ఎం.పీ.డీ.వో - బి కళ్యాణి



: గజపతినగరం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ జిల్లాలో ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని స్థానిక ఎంపీడీవో బి .కళ్యాణి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్యదర్శులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.పంచాయతీలలో పనులు ఎన్నికల కోడ్ను దృష్టిలో పెట్టుకొని చేయాలన్నారు. గ్రామాల్లో రానున్న వేసవికాలం దృష్ట్యా త్రాగునీరు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ ,వార్డు సచివాలయంలలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి సి.హెచ్. సుగుణాకర్రావు కూడా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

జ్ఞానపురం నుంచే మొదట రాజకీయ ప్రస్థానం.

అందరికి అందుబాటులో ఉండే ఏకైక ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ - కర్రి బానోజీరావు.



విశాఖ దక్షిణం (: జ్ఞానపురం 41 వార్డులో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా ముందస్తుగా మొదలు పెట్టారు.దక్షిణ నియోజకవర్గంలో జనసేన పార్టీ మొదట విజయంతోనే ప్రజల గుండెలో పూర్తి స్థాయిలో నాటుకుపోయిదని, వార్డు సమస్యల నుంచి నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యపై ఉక్కు పాదం మోపారని వార్డు ఇంచార్జి కర్రి బానోజీ తెలిపారు.విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం చూపటంలో అగ్రస్థానం ముందుకు పోతుందని,ఈ వార్డులో ప్రజల అభిమానం పొందినందుకు వార్డులో ఉన్న ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని ఎమ్మెల్యే వంశీక్రిష్ణ తెలిపారు.వార్డులో ముందుగా తన జన్మదిన వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషదాయకమని కొనియాడారు.పేద ప్రజలకు సంక్షేమాలు అందించటమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని,ప్రతి పేదవాడి గడప వద్దకు కూటమి ప్రభుత్వ వస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో41 వ వార్డు ఇంచార్జి కర్రి భానోజి రావు, టీడీపీ ప్రెసిడెంట్ ఐతి మధుబాబు,బీజేపీ ప్రెసిడెంటు వంక సంజీవి రావు,జనాసిన ప్రెసిడెంటు ఆంథోనీ శేఖర్,కూటమి నాయకులు ఐతి రవి,గవర రమణ,భోగ శామ్యూల్ బుల్లి,చుక్కల విజయ్,చిన్న రావు,అనీల్, ఫ్రాన్సిస్, ఆశ జ్యోతి,సునీత,అవల రాజేష్, రాజకుమార్, వెంకటి, వసంత, జెస్సీ,సత్య,అనిత,కోమల,ఝాన్షి,దేవి పెద్ద ఎత్తున కార్యకర్తలు మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మిర్తివలస గ్రామంలో నూకాలమ్మ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం

: పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండలం మిర్తివలస గ్రామంలో నూకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలి నాయుడు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కొత్తల సత్యవతి, భర్త పోలినాయుడు మరియు గ్రామ పెద్దలు భక్తులు భారీగా పాల్గొని అమ్మ ఆశీస్సులు పొందామని సర్పంచ్ కొత్తల సత్యవతి తెలియజేశారు.

# ప్రగతి ప్రణాళికలు సిద్ధం చేయండి

15 శాతం వృద్ధిరేటును సాధించాలి

పత్రికల్లో వార్తలపై స్పందించాలి





జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం,: ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు పై మూడు రోజుల్లో ప్రగతి నివేదికలను తయారు చేయాలని వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిపై కలెక్టరేట్లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా 15 శాతం అభివృద్ధి రేటు ఉండేలా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఏడాది ప్రణాళికలను, లక్ష్యాలను తయారు చేయడంపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్షిస్తూ, పదిరోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రగతి కనిపించాలని, మూడు నెలల ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ సేద్య పథకాలపై సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్య పరచాలని సూచించారు.ముఖ్యంగా బిందుతుంపర్ల సేద్యం, ఉద్యాన సాగు పెంపు, ఆయిల్‌పాం, నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. వీటిని నిరంతరం పర్యవేక్షించాలని జెసి సేతుమాధవన్‌కు సూచించారు. షెడ్యూల్ ప్రకారం జరపవలసిన శాఖాపరమైన సమావేశాలను నిర్ణీత వ్యవధిలోనే నిర్వహించాలని, లేదంటే దానికి ఆయా శాఖాధిపతులే బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### పత్రికల్లో వచ్చిన వార్తలపై సమీక్ష

వివిధ పత్రికల్లో వచ్చిన సానుకూల, వ్యతిరేక వార్తలపై ఈ సమావేశంలో కలెక్టర్ చర్చించారు. ఈ రోజు పలు పత్రికల్లో వచ్చిన వార్తలను చదివి వినిపించారు. ఇకనుంచీ పత్రికల్లో వస్తున్న వార్తలను ఏరోజుకారోజు పరిశీలించి, ఆ సమస్య పరిష్కారం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తప్పుడు సమాచారంతో వార్తలు రాస్తే నేరుగా గానీ, సమాచార శాఖ ద్వారా గానీ వివరణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, సిపిఓ పి.బాలాజీ, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌తో రాష్ట్రానికి 'ఆక్సిజన్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : గత వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ 20-30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని, కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థతో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆక్సిజన్ అందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జరిగిన నష్టం పూరించడానికి ఇంకా శ్రమించాల్సి ఉందని... ఏపీ విషయంలో నిత్యం కేంద్రంతో టచ్‌లోనే ఉన్నామని చెప్పారు. ఏడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతున్నాయని, నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, రైల్వేజోన్, పారిశ్రామిక పార్కులకు నిధులు లభిస్తున్నాయన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఏపీ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ... కేటాయింపులపరంగా రాష్ట్రానికి మేలు జరిగిందని ఆయన చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున ప్రచారం చేసేందుకు ఆదివారం రాజధానికి చేరుకున్న చంద్రబాబు సోమవారం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "బడ్జెట్ గురించి కొందరు సంకుచితంగా మాట్లాడుతున్నారు. ఏపీకి (కేంద్ర బడ్జెట్‌లో) ఏమేమొచ్చాయని అడుగుతున్నారు. మాకు అన్నీ లభించాయని అని వారికి చెప్పాను. మనకు శక్తి ఉండి, మన పరిపాలన బాగుంటే నంబర్ వన్‌గా మనం నిలిచేలా కేంద్రం చేయూత ఉంది" అని వివరించారు. ఇండియా కూటమి- ఎన్డీఏ రాజకీయాల గురించి నేను మాట్లాడదలుచుకోలేదన్నారు. "నాకు అభివృద్ధి, దేశ భవిష్యత్ ముఖ్యం. సరైన అభివృద్ధే సరైన రాజకీయం" అని ఆయన వ్యాఖ్యానించారు.ఢిల్లీలో ఆప్ తాయిలాల గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ....దేశంలో సంపద పెంచకుండా పంచడం సరైంది కాదని, దీనిపై చర్చ జరగాలన్నారు. సంపద సృష్టించకుండా దానిని పంచే హక్కు రాజకీయ నేతలకు ఎక్కడిది అని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీది వైఫల్య నమూనా అని ఆయన వ్యాఖ్యానించారు. జీఎస్టీని సరళతరం చేయాలని, అందరూ సులభంగా చెల్లించేలా ఉండాలని ఆయన సూచించారు. సంపదను కొందరు సృష్టిస్తే కొందరు వచ్చి నాశనం చేస్తార ంటూ... వైసీపీ గురించి పరోక్షంగా విమర్శించారు. అభివృద్ధిని చౌకబారు అవసరాల కోసం పట్టాలు తప్పించడం సరికాదనీ, ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధిని కొనసాగాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..

### 15 శాతం వృద్ధే లక్ష్యం..

"కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో నాకు పూర్తి ఏకీభావముంది. స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటుకు తాను సూచించిన పదిసూత్రాలు బడ్జెట్‌లో ఉన్నాయి. స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి వికసిత్ భారత్‌తో ముడిపడి ఉంది. ఇందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఈ ఏడాది 12.94 శాతం అభివృద్ధిని చూపించాం. వచ్చే ఏడాది 15 శాతం సాధించే దిశగా కృషి చేస్తాం."

### ఏఐ.. గ్రీన్ ఎనర్జీలో భారత్ భేష్

"గత11 సంవత్సరాల తన పాలనలోభారతీయులు గర్వపడేలా నరేంద్రమోదీ పని చేశారు. మోదీ నాయకత్వంలో బ్రాండ్ ఇండియా బలంగా ఉంది. భారతీయులందరికీ ఇది అత్యంత స్ఫూర్తిదాయకమైన సమయం. ప్రపంచమంతా భారత దేశంవైపే చూస్తోంది. ఇటీవల దావోస్ లో పర్యటించినప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారతదేశం పట్ల ఆసక్తి ప్రదర్శించడాన్ని గమనించాను. 1995లో నేను ప్రారంభించినఐటీ విప్లవం ఇప్పుడు ఏఐ విప్లవం దాకా పయనించింది. భారత దేశం రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఇది ప్రపంచమంతటికీ తెలుసు. ఆరోజు నేను ఐటీ విప్ల వంలో పాత్ర పోషించాను. దాని శక్తి ఇప్పుడు అంతటా కనపడుతోంది. ఇప్పుడు ఏఐ కోసం పని చేస్తున్నాను. ప్రపంచంలో భారతీయులను ఇతర దేశస్థుల కంటే ఎక్కువగా ఆమోదిస్తున్నారు. ఏఐ తర్వాత హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) పై ప్రపంచం దృష్టి కేంద్రీకృతమైంది. వీటిలో భారత్ బలంగా ఉంది."

సామాజిక సేవకు పౌర పురస్కారాలు

"విద్యుత్ రంగంలో తొలుత రెగ్యులేటరీ కమిషన్ స్థాపించి సంస్కరణలు ప్రవేశపెట్టింది నేనే. ఇప్పుడు అన్ని విభాగాల్లో రెగ్యులేటరీ కమిషన్లు వచ్చాయి. ఆర్థిక సంస్కరణల వల్ల ప్రజల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వచ్చింది. సంక్షేమం వాస్తవం. దాన్ని కాదనలేం. అయితే సంపద చివరి వరకు ఎలా పంచాలన్నదే నా ధ్యేయం. అత్యంత సంపన్నులైనవారు పేదల్లో పదిశాతాన్ని దత్తత తీసుకుని చేయూతనివ్వాలి. దీనిపై ముందు చర్చించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్రజల పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించినవారికి పద్మశ్రీ, పద్మభూషణ్, భారత రత్న లాంటి అవార్డులివ్వాలి. సూపర్ రిచ్ ట్యాక్స్ గురించి కూడా చర్చించవచ్చు.."

కమ్యూనిజం లేదు.. ఉన్నది టూరిజమే..

"తెలంగాణలో కుల సర్వే జరపడం తప్పేమీ కాదు. కులం, ప్రాంతం, మతం అనేవి వాస్తవికతలు. వాటిని గౌరవించి అందరి అభివృద్ధి కోసం కృషి చేయాలి. సిద్ధాంతం గురించి మాట్లాడడం వ్యర్థం. కమ్యూనిజం అనేది లేదని టూరిజం ఒక్కటే ఉన్నదని గతంలోనే చెప్పాను. చైనా రాజకీయంగా కమ్యూనిస్టు దేశమైనా, అభివృద్ధి, ఆర్థిక వ్యవహారాల్లో కమ్యూనిజాన్ని ఆ దేశం అవలంబించడం లేదు."

ఢిల్లీది వైఫల్య నమూనా

"గత పదేళ్లలో ఆమ్ ఆద్మీ పార్టీ హయాంలో ఢిల్లీలో పాలన పూర్తిగా విఫలమైంది. ఢిల్లీలో మద్యం కుంభకోణం నా దృష్టిలో అన్నిటికన్నా చాలా ఘోరమైంది. ఢిల్లీది వైఫల్య నమూనా. 1995లో నేను హైదరాబాద్ నమూనాను ఇచ్చాను. హైదరాబాద్ వల్లే తెలంగాణ తలసరి అదాయం పెరిగింది. సంపద సృష్టించకుండా ఎలా పంచుతారు? దీనిపై చర్చించాలి."

### గురజాడ స్ఫూర్తితో నిర్మల బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి కొందరు సంకుచితంగా మాట్లాడుతున్నారని, అందులో వాస్తవం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. 'దేశమంటే మట్టి కాదోయే, దేశమంటే మనుషులోయ్' అంటూ తెలుగు కవి గురజాడ అప్పారావు కవితతో తన ప్రసంగాన్ని నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. గురజాడ స్ఫూర్తిని కేంద్ర బడ్జెట్ ప్రతిబింబించింది. మనుషులకు సాధికారికత కల్పించడమే బడ్జెట్ లక్ష్యం. మధ్యతరగతి దేశంలో చాలా ముఖ్యమైంది. అత్యధిక ప్రజలు పేదరికం నుంచి

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com